


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :278 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 19 - ఏప్రిల్ - 2026

## వైఎస్సార్ సిద్ధాంతాలను జగన్ మంటగలిపారు.. షర్మిల ధ్వజం



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు.

అమరావతి, ఏప్రిల్ 18 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. విపక్షం ముసుగులో ఉన్నది సైతం =బా పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని తెలిపారు. వైసీపీ హయాంలో చేసిన అవినీతి కోసం మిగతా..2లో

## ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు



తేజస్వీ మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదని విమర్శ

తేజస్వీ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే కాంగ్రెస్ మద్దతిస్తుందని వ్యాఖ్య

హైదరాబాద్ : దశాబ్దాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బీజేపీ కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్య అవమానించారని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆయన అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు కూడా మెదపలేదని విమర్శించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల్లో ఉండకూడదని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకుంటే కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో మిగతా..2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు.. కొమురంభీమ్ జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



- ఉదయం నుంచే బయటకు రాలేని పరిస్థితులు
- నిజామాబాద్ జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచన

## రైతు భరోసా నిధులపై

# తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- భూపాలపల్లి జిల్లాలో విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రెండో విడతలో 45,11,947 మంది రైతులకు రూ.5,653 కోట్ల నిధులు విడుదల
- మార్చి 22న తొలి విడత నిధులు సిద్దిపేట జిల్లాలో విడుదల చేసిన సీఎం



హైదరాబాద్: రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండో విడత రైతు భరోసా నిధులను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. ఈ నెల 20వ తేదీన భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రెండో విడతలో 45,11,947 మంది రైతులకు రూ.5,653 కోట్ల నిధులను వారి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. మార్చి 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన బహిరంగ సభలో తొలి విడతగా 1.50 కోట్ల ఎకరాలకు రూ.3,590 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ క్రమంలో, రైతులు రెండో విడత రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల

# గుండెల్లో దడ పుడుతోంది

- ★కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ
- ★కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళు తున్నారని ఆగ్రహం
- ★కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్వుతున్నారని విమర్శ



హైదరాబాద్: సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతుందని, అందుకే కేసీఆర్ జగిత్యాలలో బహిరంగ సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుట్రలకు తెరలేపుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కేటీఆర్, హరీశ్ రావులు కలిశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ సభ పెడతానంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి చాలా సిల్లీ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మిగతా..2లో

## డీలిమిటేషన్' ను మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలి



- డీలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలు చేసిన పోరాటం విజయం సాధించింది
- ఉత్తర, దక్షిణ ప్రాంతాల పేరుతో దేశాన్ని విభజించే ప్రయత్నాలకు ఇది ఒక గట్టి దెబ్బ
- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: డీలిమిటేషన్ ప్రక్రియపై తమిళనాడు ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. 2001లో వాజ్‌పేయి ప్రభుత్వం చేసినట్లుగానే, రాబోయే 25 ఏళ్ల పాటు, అంటే 2051 వరకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వాయిదా వాయాలని,

## భారత్ అనే భావనను పరిరక్షించడానికే

# బిల్లును ఓడించాం

### డీలిమిటేషన్ పై రాహుల్ గాంధీ

- ❖పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కలిసి బిల్లును అడ్డుకున్నామన్న రాహుల్
- ❖దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల బలం తగ్గించడమే కేంద్ర లక్ష్యమని విమర్శ
- ❖తమిళనాడు సంస్కృతి, భాషపై బీజేపీ-ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయన్న ఆరోపణ



ఢిల్లీ : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో పార్లమెంట్‌లో తీసుకొచ్చిన తాజా రాజ్యాంగ సవరణ వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అని ఆయన విమర్శించారు. దేశం అనే భావనను, రాష్ట్రాల సమాఖ్య వ్యవస్థను రక్షించడానికే ప్రతిపక్షాలు ఏకమై ఆ బిల్లును ఓడించాయని స్పష్టం చేశారు.

## విపక్షాలు భారీ మూల్యం

# చెల్లించుకుంటాయి

### జీవితాంతం ఆ విషయంలో చింతిస్తాయ్: మోదీ

- ❖విపక్షాలు జీవితాంతం పశ్చాత్తాపపడతాయని ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- ❖ మహిళల హక్కులను అడ్డుకున్నారని కిరణ్ రిజిజు ఆరోపణలు



ఢిల్లీ : పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకొచ్చిన కీలక రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విపక్షాల వైఖరి దేశ మహిళలకు అన్యాయం చేసిందని, ఈ విషయంలో వారు జీవితాంతం చింతించాల్సి వస్తుందని మండిపడ్డారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై మోదీ స్పష్టంగా స్పందించినట్లు మిగతా..2లో

## టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ



- ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్ర విమర్శ
- జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్
- ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం
- చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని జగన్ వ్యాఖ్య

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును

# ఓడించడం దుర్మార్గం

- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నిరసన ర్యాలీలో పాల్గొన్న సీఎం
- మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహమేనన్న చంద్రబాబు
- పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరమని వెల్లడి



అమరావతి : కాంగ్రెస్, మిత్రపక్షాలు మహిళా బిల్లును అడ్డుకున్నాయని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు మహిళల రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై నిరసన ర్యాలీని చేపట్టాయి. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమనేది ద్రోహమంటూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహంతో సమానమని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలను గౌరవించి అన్ని రంగాల్లో ఆదరించడం సంస్కృతి అని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు మిగతా..2లో

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో

# పునర్జన్మ...

### చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ
- ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి
- లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు



2లో..



మొదటి పేజి తరువాయి

## టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ

రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు. సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు. గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు. పౌరులకు రక్షణ కల్పించడంలో విఫలమై, స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సుపరిపాలన అవుతుందా అని జగన్ అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, ఈ చర్యలకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. "మీరు చేస్తున్న దుర్మార్గాలకు దేవుడు, ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది" అని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కక్ష సాధింపు చర్యలు, అక్రమ అరెస్టులు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## వైఎస్సార్ సిద్ధాంతాలను జగన్ మంటగలిపారు.. షర్మిల ధ్వజం

ఇంతలా బీజేపీతో అంటకాగాలా..? అని ప్రశ్నించారు. కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బతకాలా..? అని ఎద్దేవా చేశారు. ఇదేనా జగన్ చెప్పే వైఎస్సార్ ఆశయాలు, వారసత్వం..? అని నిలదీశారు. మహానేత వైఎస్సార్ సిద్ధాంతాలను మంట గలిపినందుకు, విలువలకు తూట్లు పొడిచినందుకు జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.

### వైఎస్సార్ ఆత్మ ఘోషిస్తోంది..

జగన్ చేసిన నీచపు పనికి వైఎస్సార్ ఆత్మ నిజంగా ఘోషిస్తోందని షర్మిల విమర్శించారు. మహిళా బిల్లును, డీ లిమిటేషన్‌కి లింక్ పెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ఎవరు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మహిళలకు అగ్రతాంబూలం అందిస్తుంటే అభ్యంతరం ఎవరికీ లేదని అన్నారు. కాంగ్రెస్‌తో సహా దేశవ్యాప్తంగా విపక్షాల ఐక్యత ఒకటేనని చెప్పుకొచ్చారు. మహిళా బిల్లు పాస్ అయ్యింది 2023లోనేనని ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజనపై, మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్టాండ్ క్లియర్‌గా ఉందని వ్యాఖ్యానించారు.

### వారికి రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి..

2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలని షర్మిల సూచించారు. కులగణన ద్వారా ూజ, ూు, ూదీజల సంఖ్య తేలాలని అన్నారు. కులాల ఆధారంగా డీ లిమిటేషన్‌లో రిజర్వేషన్లు పాటించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుత 543 స్థానాలకు తక్షణం మహిళా రిజర్వేషన్లను పాటించాలని సూచించారు. చిన్న రాష్ట్రాల వాదనలను పరిగణనలోకి తీసుకొని సమ్మతమైన పరిష్కారం చూపాలని అన్నారు. అధికారిక గణాంకాలు లేకుండా 50 శాతం పెంచిడ దేశాన్ని అభివృద్ధి చేస్తున్నామని బీజేపీ చెబితే గుడ్డిగా జగన్ సైతం నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు.. కొమురంభీమ్ జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. కొమురంభీమ్ జిల్లాలోని కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిజామాబాద్ జిల్లాలోని మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో గత సంవత్సరం ఇదే రోజుతో పోలిస్తే ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీలకు పైగా పెరిగాయి. గత సంవత్సరం ఇదే రోజున అత్యధిక ఉష్ణోగ్రత 43.4 డిగ్రీలు కాగా, ఈ సంవత్సరం నేడు 44.6 డిగ్రీలుగా నమోదైంది. రోజురోజుకు ఎండలు పెరుగుతున్నందున చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కోరింది.

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది

కేసీఆర్ జగిత్యాల సభకు వస్తున్నారంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డకు వెళుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో మేడిగడ్డ వెళ్లేందుకు ముఖ్యమంత్రికి సమయం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ కేసీఆర్ కీలక బహిరంగ సభ జరుగుతుంటే టీవీల్లో కేసీఆర్‌తో పాటు తన మేడిగడ్డ పర్యటన కూడా చూపించాలని, అలాగే పత్రికల్లో పతాక శీర్షికన కేసీఆర్‌తో పాటు తన వార్త రావాలనే చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. అలాగే జగిత్యాల వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తుకు రాలేదు కానీ, ఇప్పుడు కేసీఆర్ సభ అనేసరికి రోడ్డును తవ్విస్తున్నారని మండిపడ్డారు. కోరుట్ల నుంచి ఎవరూ రాకుండా తవ్విస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో బహిరంగ సభలు జరిగాయని, ఇప్పుడు కూడా విజయవంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హైట్ మాత్రమే చిన్నది కాదని మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. కాగా, ఎల్లుండి జగిత్యాలలో జరగనున్న బహిరంగ సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు.

## ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు

కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో కలిపి మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## 2శాతం ణూ పెంపు, గ్రామాలకు రూ.83వేల కోట్లు, కొత్త రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు 2%డీఏ పెంపు- జనవరి 2026 నుంచి అమలు- గ్రామీణ రహదారులకు రూ.83,977 కోట్లతో పీఎంజీఎస్‌వై పొడిగింపు- ఏపీలో రాజమండ్రి, విశాఖ మధ్య కొత్త రైల్వే లైన్లు

కేంద్ర కేబినెట్ శనివారం పలు కీలక నిర్ణయాలను ఆమోదించింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలిగించే విధంగా కరవు భత్యం (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) ను 2 శాతం పెంచింది. ప్రస్తుతం ఉన్న 58 శాతం డీఏను 60 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

రూ.6,791 కోట్ల అదనపు భారం

ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల కేంద్ర ఉద్యోగులు, 68 లక్షల పెన్షనర్లు లాభపడనున్నారు. ధరల పెరుగుదల నేపథ్యంలో ఉద్యోగులపై పడుతున్న భారం తగ్గించేందుకు 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఈ పెంపు అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. డీఏ పెంపు కారణంగా కేంద్ర ఖజానాపై సంవత్సరానికి రూ.6,791 కోట్ల అదనపు భారం పడనుంది.

రహదారుల అభివృద్ధికి నిధులు

ఇక గ్రామీణాభివృద్ధి దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్న కేబినెట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై)ను 2028 వరకు పొడిగించింది. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి కనెక్టివిటీని మెరుగుపర్చేందుకు వచ్చే మూడు సంవత్సరాల్లో రూ.83,977 కోట్లను ఖర్చు చేయనున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్లు, పాఠశాలలు, ఆసుపత్రులకు గ్రామాల నుంచి రాకపోకలు సులభతరం చేసే రహదారుల అభివృద్ధిపై ఈ నిధులు వినియోగించనున్నారు. రైల్వే రంగంలో కూడా కేంద్రం భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి నుంచి విశాఖపట్నం వరకు మరో రెండు రైల్వే లైన్ల నిర్మాణానికి రూ.9,889 కోట్లతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 198 కిలోమీటర్ల మేర ఈ ప్రాజెక్టు అమలవుతుంది. నిడదవోలు దువ్వాడ మధ్య కొత్త లైన్లు నిర్మించడంతో చెన్నై హౌరా ప్రధాన మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలను కవర్ చేయనుంది. ప్రస్తుతం ఈ మార్గంలో రైల్వే సామర్థ్యం 130 శాతానికి చేరుకోవడంతో తరచూ ఆలస్యాలు, రద్దీ సమస్యలు ఎదురవుతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణంతో ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇంకా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన, 2.67 కిలోమీటర్ల వయాడక్ట్, మూడు బైపాస్ మార్గాలు ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్నారు. ఈ లైన్లు పూర్తయితే సరకు రవాణా వేగవంతం కావడంతో పాటు ప్రయాణికులకు కూడా సౌకర్యం పెరుగుతుంది. అదేవిధంగా గాజియాబాద్‌సీతాపూర్ మధ్య మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా రైల్వే మౌలిక సదుపాయాలను విస్తరించడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. తూర్పు తీర ప్రాంతంలో ఉన్న విశాఖపట్నం, గంగవరం, మచిలీపట్నం, కాకినాడ పోర్టులకు రైల్వే కనెక్టివిటీ మరింత మెరుగుపడనుంది. ఈ మార్గం దేశంలో అత్యంత రద్దీగా ఉండే సరకు రవాణా మార్గాల్లో ఒకటిగా ఉండటంతో, పరిశ్రమల అభివృద్ధికి ఇది కీలకంగా మారనుంది. ఇక అంతర్జాతీయ పరిస్థితులను

# మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఓడించడం దుర్మార్గం

మొదటి పేజి తరువాయి

భిన్నంగా ద్రోహం చేశారని ఎద్దేవా చేశారు. ఇది ప్రారంభం మాత్రమేనని, మహిళా లోకమంతా ఏకమైందని వివరించారు. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరమన్నారు. అదేవిధంగా మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే నినాదంతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. బిల్లును అడ్డుకోవడం క్షమించరాని నేరం: చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపక్షాలు ఆరోపించాయని సీఎం చంద్రబాబు తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టత ఇచ్చిందన్నారు. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్ష పార్టీలు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాయని విమర్శించారు. ఆడబిడ్డలను కేవలం ఇంటి వరకే పరిమితం చేయాలని దుర్మార్గ ఆలోచన తగదని సీఎం హితవు పలికారు. నిన్న విద్రోహ దినం,




విపక్షాల ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు. మహిళా సాధికారత కోసం అడ్డంకులు సృష్టించకూడదనే కర్తవ్యం విపక్షాలపై ఉందనిపేర్కొన్నారు. 2017లో అసెంబ్లీలో తీర్మానం చేసి పంపామని, 2029 నాటికి మహిళలకు రిజర్వేషన్ల అమలు యోచనతో కేంద్రం సహృదయంతో ముందుకొచ్చిందని తెలిపారు. ఇంట్లో ఆడబిడ్డలు పైకి వస్తే చూడలేని పరిస్థితి ఉందని సీఎం బాధపడ్డారు. మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లును ఓడించడం దుర్మార్గమైన చర్యని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అయితే దీన్ని వదిలిపెట్టే సమస్య లేదని, విపక్షాలకు డిపాజిట్లు రాకుండా చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న విపక్షాల వైఖరికి నిరసనగా చేపట్టిన ర్యాలీ హెలీప్యాడ్ నుంచి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సభా వేదిక వరకు సాగింది. ఈ నిరసన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రులు కందుల దుర్గేశ్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కూటమి నేతలంతా పాల్గొన్నారు. "మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహంతో సమానం. మహిళలను గౌరవించి అన్ని రంగాల్లో ఆదరించడం మన సంస్కృతి. పోరాడి సాధించుకునే సమయంలో మహిళా రిజర్వేషన్లు అడ్డుకోవడం క్షమించరాని నేరం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే నినాదంతో ముందుకెళ్లాలి. ఇది ప్రారంభం మాత్రమే, అందుకు నిరసనగా మహిళా లోకమంతా ఏకమైంది"

# రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...

మొదటి పేజి తరువాయి

అమరావతి : లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ూహీూ టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు. దీంతో కన్నీరుమున్నీరైన ఆ తల్లిదండ్రులు, తమ కుమార్తెను కాపాడుకోవడానికి దాతల సహాయం కోరుతూ ఈ ఏడాది జనవరిలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. "సేవ్ పునర్విక" పేరుతో సాగిన ఈ ప్రచారానికి లక్షలాది హృదయాలు స్పందించాయి. ఫిబ్రవరి నాటికి సుమారు రూ.10 కోట్ల విరాళాలు సమకూరాయి. అయినా, ఇంకా భారీ మొత్తంలో డబ్బు అవసరం కావడంతో, తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు. వారి విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్, చిన్నారి బాధ్యతను తాను తీసుకుంటానని, చికిత్సకు అవసరమైన పూర్తి సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, కేవలం ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా, చికిత్స ప్రక్రియను మొదటి నుంచి చివరి వరకు అన్నీతానై పర్యవేక్షించారు. రూ.16 కోట్ల ఇంజెక్షన్‌ను అమెరికా నుంచి హైదరాబాద్‌కు వేగంగా రప్పించేందుకు తన సిబ్బంది ద్వారా నిరంతరం సమన్వయం చేశారు. ఔషధ తయారీ సంస్థ నోవార్టిస్, రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి



ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రభుత్వ ధృవపత్రాలు, చెల్లింపులు, రవాణా వంటి అన్ని అడ్డంకులను తొలగించి, ఇంజెక్షన్ సకాలంలో అందేలా చూశారు. చిన్నారికి ఇంజెక్షన్ ఇస్తున్న సమయంలో ఆసుపత్రిలోనే ఉన్న లోకేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడుస్తున్న పునర్వికను ఎత్తుకుని లాలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తమ కుమార్తెకు జన్మనిచ్చింది తామైతే, పునర్జన్మ ప్రసాదించింది మంత్రి లోకేష్, దాతలని పునర్విక తల్లిదండ్రులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సహాయాన్ని జీవితాంతం మరువలేమని, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. వైద్యులు, దాతలు, ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ వారు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేశారు.

## విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకుంటాయ్ - జీవితాంతం ఆ విషయంలో చింతిస్తాయ్: మోదీ

మొదటి పేజి తరువాయి

మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందన్న మోదీ

శనివారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన మోదీ, మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని అన్నారు. దేశంలోని ప్రతి గ్రామానికి ఈ విషయాన్ని తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందని, ఈ నిర్ణయం రాజకీయంగా కూడా విపక్షాలకు భారీ మూల్యం చెల్లింపజేస్తుందని హెచ్చరించారు.

### బిల్లును అడ్డుకోవడం ఘోర పాపం: రిజిజు

ఇదే విషయంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని ఆయన విమర్శించారు. మహిళలకు హక్కులు కల్పించే చట్టాన్ని అడ్డుకోవడం దుర్మార్గమని, దానిపై సంబరాలు చేసుకోవడం మరింత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లును అడ్డుకున్న విపక్ష నేతలు మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోయారని అన్నారు.

### రాహుల్ సమాధానం చెప్పాలని డిమాండ్

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ బిల్లును ఎలా అప్రజాస్వామికమని చెబుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని రిజిజు డిమాండ్ చేశారు. కేంద్రానికి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే స్పష్టమైన సంకల్పం ఉన్నప్పటికీ, విపక్షాలు అడ్డంకులు సృష్టించాయని ఆరోపించారు. డీలిమిటేషన్ అంశాన్ని సాకుగా చూపిస్తూ బిల్లును అడ్డుకోవడం సరైన విధానం కాదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన ఓటింగ్ లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో 298 మంది బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన రెండు మూడవ వంతు మెజారిటీ (352 ఓట్లు) రాకపోవడంతో బిల్లు తిరస్కరణకు గురైంది. బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో పాటు, డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదన కూడా ఉంది. 2029 ఎన్నికల నాటికి ఈ రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావాలని కేంద్రం భావించింది. అయితే విపక్షాలు ఈ విధానంపై అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ప్రధానంగా, డీలిమిటేషన్ తర్వాత దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే, కేంద్రం రాజకీయ లాభం కోసం ఈ బిల్లును ఉపయోగించుకుంటోందని కూడా ఆరోపించాయి. మహిళా రిజర్వేషన్‌కు తమ మద్దతు ఉన్నప్పటికీ, అమలు విధానం పట్ల అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు స్పష్టం చేశాయి. ఇక కేంద్రం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. మహిళల సాధికారత కోసం తీసుకొచ్చిన చట్టాన్ని అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ నిజ స్వరూపాన్ని చూపించాయని పేర్కొంది. మహిళల ఆగ్రహాన్ని వారు తప్పక ఎదుర్కోవాల్సి వస్తుందని కిరణ్ రిజిజు హెచ్చరించారు. ఈ పరిణామం దేశ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. మహిళా రిజర్వేషన్ అంశం మరోసారి జాతీయ రాజకీయాల్లో ప్రధాన అజెండాగా మారింది. ముందున్న రోజుల్లో ఈ అంశంపై కేంద్రం, విపక్షాల మధ్య మరింత రాజకీయ పోరు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# భారత్ అనే భావనను పరిరక్షించడానికే బిల్లును ఓడించాం

### దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం

తిరువల్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై విస్తృతంగా మాట్లాడారు. 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినప్పటికీ, మళ్లీ అదే పేరుతో బిల్లు తీసుకురావడం వెనుక దాగి ఉన్నది డీలిమిటేషన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాల వారీగా లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పులు చేసి దక్షిణాది రాష్ట్రాలను బలహీనపర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

### దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు అసలు నిజం చెప్పలేదని రాహుల్ గాంధీ అన్నారు. మహిళల ప్రాతినిధ్యం పెంచడమే లక్ష్యమని చెప్పినా, ఆ బిల్లులో "దురుద్దేశపూరిత ఆలోచన" దాగి ఉందని విమర్శించారు. దేశ ఎన్నికల మ్యాప్‌ను మార్చి కొన్ని రాష్ట్రాల ప్రభావాన్ని తగ్గించాలనే ప్రయత్నమని పేర్కొన్నారు. అసోం, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఎన్నికల నియోజకవర్గాల పునర్విభజన చేసి రాజకీయ సమీకరణాలను మార్చారని, అదే నమూనాను దేశమంతటా అమలు చేయాలని కేంద్రం చూస్తోందని ఆయన ఆరోపించారు. ఇది దేశ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని, రాష్ట్రాల స్వరాన్ని అణగదొక్కే చర్యగా ఆయన అభివర్ణించారు. భారతదేశం ఒక రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలో స్పష్టంగా ఉందని రాహుల్ గాంధీ గుర్తు చేశారు. ప్రతి రాష్ట్రానికి తనకంటూ ప్రత్యేక గుర్తింపు, సంస్కృతి, భాష, సంప్రదాయాలు ఉన్నాయని చెప్పారు. వాటిని రక్షించుకోవడం ప్రతి రాష్ట్ర హక్కు అని అన్నారు. ప్రతి రాష్ట్రం స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగలగాలి అని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడుతో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. తమిళనాడు ప్రజలతో తనకు ప్రత్యేకమైన బంధం ఉందని, ఇక్కడికి వచ్చినప్పుడు సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతుందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు వెళ్లినప్పుడు కలిగే అనుభూతి ఇక్కడ కూడా ఉంటుందని ఆయన అన్నారు. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి తమిళ భాష, సంస్కృతి, సంప్రదాయాలపై దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది రాష్ట్ర గుర్తింపును దెబ్బతీసే ప్రయత్నమని అన్నారు. తమిళనాడును ఢిల్లీ నుంచి నియంత్రించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై మాట్లాడిన ఆయన, ప్రతిపక్షాలు ఒక పెద్ద రాయిలా నిలబడి ఆ బిల్లును అడ్డుకున్నాయని చెప్పారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడంలో ఇది కీలక ఘట్టమని అన్నారు. డీలిమిటేషన్‌ను రాజకీయ ఆయుధంగా ఉపయోగించాలనే ప్రయత్నాన్ని విఫలపరిచామని పేర్కొన్నారు. ఇక తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే, ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి, ఎన్‌డీఏ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమిలో భాగంగా 28 స్థానాల్లో పోటీ చేస్తోంది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికలను కేవలం ప్రభుత్వ మార్పు కోసం కాకుండా, రాష్ట్ర హక్కులను రక్షించే పోరాటంగా అభివర్ణించారు. తమిళనాడు భవిష్యత్తును తమిళ ప్రజలే నిర్ణయించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ శక్తులు రాష్ట్రంపై ఆధిపత్యం సాధించకుండా అడ్డుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు.

# డీలిమిటేషన్' ను మరో 25 ఏళ్లపాటు వాయిదా వేయాలి

ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలని స్టాలిన్ స్పష్టం చేశారు. అలాగే, డీలిమిటేషన్ అనే నల్ల చట్టానికి వ్యతిరేకంగా విపక్షాలు చేసిన పోరాటం పార్లమెంట్ లో విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, దేశవ్యాప్తంగా బీజేపీ ఎదుర్కోబోయే వైఫల్యాలకు ఇది నాంది అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'ఉత్తర, దక్షిణ ప్రాంతాల పేరుతో దేశాన్ని విభజించే ప్రయత్నాలకు ఇది ఒక గట్టి దెబ్బ' అని స్టాలిన్ పేర్కొన్నారు. ప్రతిపక్షాల ఐక్యతకు ఈ పరిణామం నిదర్శనమి చెప్పారు. ఈ మేరకు ఓ స్టాలిన్ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. "నేను ఆనందంతో, నూతన ఉత్తేజంతో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్ల చట్టానికి వ్యతిరేకంగా మేం చేసిన పోరాటం విజయవంతమైంది. అయితే, ఏడాది క్రితమే ఈ ప్రమాదాన్ని మేం ఊహించాం కాబట్టి ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. బిల్లుకు వ్యతిరేకంగా నల్ల దుస్తులు ధరించి, నల్ల జెండా ఎగురవేసి బ్లాక్ బిల్ ను తగలబెట్టాం. మంట వ్యాపించనివ్వండి అని చెప్పాం. అయితే ఆ మంటలు పార్లమెంట్ వరకు వ్యాపించాయి" అని స్టాలిన్ ఎక్స్ లో రాసుకొచ్చారు. అయితే, తాము సాధించినది సగం విజయం మాత్రమేనని స్టాలిన్ చెప్పుకొచ్చారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేస్తున్న తమిళనాడు వంటి రాష్ట్రాలు, పునర్విభజన వల్ల పార్లమెంటులో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఈ విజయం

గత 12 ఏళ్లలో తొలిసారిగా ప్రధాని మోదీ ప్రభుత్వం ఒక రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటమిని చవిచూసిందని స్టాలిన్



పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ముసుగులో, పూర్తిగా బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు రూపొందించిన బిల్లు పార్లమెంటులో వీడిపోయిందన్నారు. బిల్లును ఓడించినందుకు గానూ ఆయన ఇండియా బ్లాక్ ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు మధ్య ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కూడా స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈ విషయంపై గట్టి వైఖరి తీసుకున్నందుకు కాంగ్రెస్ నాయకురాళ్లు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఇండి కూటమిలోని పార్టీలతో సహా, అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.

### దొడ్డిదారిన తీసుకొచ్చే ప్రయత్నం

బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్ బిల్లును దొడ్డిదారిన తీసుకురావాలని ప్రయత్నించిందని స్టాలిన్ విమర్శించారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ఉంటే పునర్విభజనతో సంబంధం లేకుండా 2023లో ఆమోదించిన చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని ఆయన సవాల్ విసిరారు. మోసపూరిత ప్రయత్నాన్ని అడ్డుకున్న తమిళనాడు ప్రజలను, మహిళలను ప్రశంసించారు. మహిళా రిజర్వేషన్ పేరుతో ఈ బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించారని, కానీ అదే మహిళలు ముందుండి దానిని సమర్థంగా ఎదుర్కొన్నారని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇచ్చిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### బిల్లు విషయంపై ఏం జరిగింది?

కాగా, మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు శుక్రవారం లోక్‌సభలో వీగిపోయింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు మూడింట రెండొంతుల మెజారిటీ కావాల్సి ఉంది. అయితే, ఈ బిల్లుకు కావాల్సినంత మంది సభ్యుల మద్దతు రాలేదు. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అలాగే, ఓటింగ్‌కు 528 మంది సభ్యులు హాజరు కాగా, బిల్లు ఆమోదానికి 352 ఓట్లు కావాల్సి ఉంది. ఈ మద్దతును ఎన్ డీఏ కూడగట్టలేకపోయింది. ఈ బిల్లు వీగిపోయినందున మిగతా రెండు బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది.

# బాధిత కుటుంబానికి అండగా....



**విజేత మామడ:** ఇంటి యజమాని విధి వక్రీకరించి ప్రమాదంలో గాయపడి,కోలుకోలేని స్థితిలో ఉన్నపుడు దయనీయమైన పరిస్థితిలో ఉన్న కుటుంబానికి పలువురు సహృదయంతో తమవంతు సాయం అందించి అండగా మేమున్నాం అంటూ నిలిచారు.... మండలంలోని పోతారం గ్రామానికి చెందిన రేణి భీమేష్ కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి నడుము విరిగి మంచానికే పరిమితమాయ్యడు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం తో పొన్కల్ గ్రామ శ్రీ సాయి పాఠశాల యాజమాన్యం ఆయన పెద్ద కుమార్తెకు ఉచితంగా చదివిస్తున్నారు.అలాగే మిగతా ఇద్దరు చిన్నారులకు సైతం 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ సిలివెరీ అశోక్, మేనేజ్మెంట్ కోరిపెల్లి సుధాకర్ రెడ్డి తెలిపారు. అలాగే పొన్కల్ పంచాయతీ కార్యదర్శి షేర్ రాజేశ్వర్ రెడ్డి ప్రతి నెల ఆ కుటుంబానికి వెయ్యి రూపాయల నిత్యావసర సరుకులు అందించేందుకు ముందుకు వచ్చారు.ఇందులో సర్పంచ్ రేణి వనజ అశోక్,ఉప సర్పంచ్ ముత్యం, నాగుల చిన్నగౌడ్,శేఖర్,గంగారెడ్డి, అశోక్, భీమన్న, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శ్రీ మహాత్మ గురు

# బసవేశ్వరా 893వ జయంతి ఉత్సవాలు





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా వాప్తిగా శ్రీ విశ్వ గురు మహాత్మ బసవేశ్వరా 893వ జయంతి ఉత్సవాలు ఈ నెల 20 వ తేది సోమవారం రోజున,అధికారికంగా నిర్వహించాలని జిల్లా సదాశివపేటలో, మున్సిపాలిటీ, మండలం కేంద్రాలలో అధికారులు నిర్వహించాలని కోరారు, వీర శైవ సమాజం అధ్యక్షులు , కార్యదర్శి, కోశాధికారులు, చిల మల్లన్న , విశ్వనాథం, పులి మామిడి వీరేశంలు మాట్లాడుతూ మహాత్మ గురు బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో వెలుగొందిన మహానుభావుడు, గొప్ప సామాజిక సంస్కర్త మరియు తత్వవేత్త. ఆయన సమ సమానత్వానికి ప్రతీకగా నిలిచి, కులవ్యవస్థ అంటరానితనం అనే అంధకారాన్ని తొలగించడానికి ధైర్యంగా పోరాడారు. కాయకమే కైలాసం (work is Worship ) అనే మహాసూత్రంతో శ్రమకు గౌరవం ఇచ్చి, ప్రతి మనిషి సమానుడనే భావనను సమాజంలో నాటారు. అనుభవ మంటపం ద్వారా జ్ఞానం, ధర్మం, న్యాయం ప్రసారం చేసి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారు. ఆ కాలం లోనే మహిళలకు సమానత్వం వర్తింప చేసి అయన నిర్మించిన పార్లమెంట్ లొ మహిళలకు ప్రథమ స్థానం కలిపించిన గొప్ప మహానుభావులు. ఆయన బోధనలు ఈ రోజుకీ కోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తూ, సమానత్వం మరియు మానవత్వానికి చిరస్మరణీయ చిహ్నంగా నిలిచాయి అనారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు పాల్గొని కరపత్రాన్ని విడుదల చేశారు

# ఉపాధిహామీ పనులను

# పరిశీలించిన అదనపు కలెక్టర్



**విజేత మామడ:** శనివారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కూలీలతో మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పనులను కల్పించాలని, కూలీల సంఖ్య పెంచాలని అదే విధంగా కొలతల ప్రకారం.. పని చేయాలని దాని ప్రకారమే వేతనాలు చెల్లింపు జరుగుతుందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే కొంతసేపు నీడలో విశ్రాంతి తీసుకోవాలని, మంచినీరు, మజ్జిగ అధికంగా తాగాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయలక్ష్మి, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఏపీవో శివాజీ, సర్పంచ్ చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్, టి ఏ సురేష్, కూలీలు పాల్గొన్నారు.ద

# తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ కుమారుడి మృతి పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ పెద్ద కుమారుడు అరవింద్ యాదవ్ శుక్రవారంన మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బొబ్బిలిగామా గ్రామానికి వెళ్లి బీరయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మృతదేహానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అరవింద్ యాదవ్ మృతి పట్ల స్థానిక నాయకులు,కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# నవోదయ ఫలితాలలో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

34 మందికి సీట్లు.. ప్రతి యేటా ఇదే తరహా ఫలితాలు.

చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి.

ఇబ్రహీంపట్నం యూనివర్సల్

కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్.





**విజేత, ఇబ్రహీంపట్నం : –** ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాలలో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షలలో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులలో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ.హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాళ్, ఆశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన నవోదయ, సైనిక్ కోచింగ్ తరగతులు మే రెండో వారంలో ప్రారంభమవుతాయని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని కోరారు. .. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడం ద్వారా ఉచిత విద్యకు వారిని సిద్ధం చేసేందుకు గాను తమ కోచింగ్ సెంటర్ కృషి చేస్తోందని, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, క్రమశిక్షణ, మరియు నమ్మకం కలిపితే వారు ఏ స్థాయికైనా ఎదగగలరని మేము విశ్వసిస్తున్నట్లు చెప్పరు. ఈ సంవత్సరం 34 మంది విద్యార్థులు నవోదయలో సీట్లు సాధించడం మా సంస్థకు గర్వకారణంగా నిలిచిందని అన్నారు. కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయుడు ధనంజయ్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ప్రత్యేకమైన ప్రతిభతో ఉంటాడని, ఆ ప్రతిభను గుర్తించి, సరైన దిశలో నడిపిస్తున్నట్లు, తాము కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాదు, వారిలో ఆత్మవిశ్వాసం పెంచడం, పోటీ భావనను పెంపొందించడం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని వివరించారు.

# గుండె సమస్యతో మెదడు రక్తశ్రావంతో బాధపడుతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులు

అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్ నిర్వహణ వల్ల

అద్భుతమైన ఫలితం.





**విజేత, ఇబ్రహీంపట్నం : –** యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకళ కన్వెన్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బోట్ల మాట్లాడుతూ... మల్లయ్య అనే 40 ఏళ్ల వ్యక్తి మెదడులో ఆకస్మికంగా రక్తస్రావం జరిగి అంతర్గత ఒత్తిడి పెరిగి ముఖ్యమైన మెదడు భాగాలపై ఒత్తిడి ఏర్పడి సమయానికి చికిత్స అందించకపోతే శాశ్వత నాడి నష్టం లేదా మరణానికి దారి తీసే ప్రమాదం ఉంది. యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగిని ఐసీయూలో చేర్చి ప్రత్యేక వైద్య ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించాము. ఆ రోగికి అప్పటికే టానిక్ రూమటిక్ హార్ట్ డిసీస్ ఉండడంవల్ల, గుండెకి సంబంధించిన మందులు వాడడం వల్ల రక్తస్రావం ప్రమాదం మరింత పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని న్యూరో, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ నిపుణులు సమన్వయంతో చికిత్స అందించామన్నారు. సమయానికి చికిత్సను నిపుణుల పర్యవేక్షణలో అందించడం వల్ల క్రమంగా కోరుకున్నాడు పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆపరేషన్లు అవసరం లేకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ చేస్తూ కన్జర్వేటివ్ విధానంలో చికిత్స అందించాము. డాక్టర్ల సముచిత నిర్ణయాలు ఈ విజయానికి ప్రధాన కారణం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాణాపాయ స్థితి నుండి కోలుకున్న మల్లయ్య మాట్లాడుతూ... నాకు తలనొప్పి విపరీతంగా రావడంతో 4 రోజులపాటు యశోద ఆసుపత్రిలో వైద్య అందించారు. ఎలాంటి ఆపరేషన్లు చేయకుండా వచ్చిన ఈ సమస్యను నయం చేసి మళ్లీ నా పనులు నేను యధావిధంగా చేసుకోగలుగు తున్నాను అన్నారు. యశోద హాస్పిటల్ వైద్యుల సహాయంతో నేను ప్రాణాలతో బతికి అందరి మధ్య తిరగ గలుగుతున్నాను అన్నారు. యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్ పేట్ డైరెక్టర్ గోరు కంటి పవన్ మాట్లాడుతూ... యశోద ఆసుపత్రులు అన్ని శాఖలలో అత్యధిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, సమగ్ర చికిత్స వ్యవస్థలతో క్లిష్టమైన న్యూరోలాజికల్ అత్యవసర పరిస్థితులు కూడా అత్యుత్తమ ఫలితాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ వినీషకు ఉపాధ్యాయుల సన్మానం




**విజేత మామడ:** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన దొడ వినీష ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 469 సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలయందు నర్సరీ నుండి 4వ, తరగతి వరకు చదువుకున్న తమ పూర్వ విద్యార్థికి 2,000/- నగదు మరియు శాలువతో స్కూలు ప్రిన్సిపాల్ ధనుంజయ్ రెడ్డి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# డిపిఓ, ఎంపీఓను శాలువాతో ఘనంగా సన్మానించిన సర్పంచ్ క్యాథరాజు

కవిత– లింగమూర్తి..



**విజేత:మొగుళ్లపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం అంకుశపురం గ్రామ పంచాయతీకి విధి నిర్వహణలో భాగంగా మొగుళ్ల పల్లి ఎంపీ ఓ సుభాష్ చంద్రబోస్, మరియు డిపిఓ శ్రీలత, గ్రామానికి వచ్చి గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మొట్టమొదటిసారి డిపిఓ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించిన గ్రామ సర్పంచ్ కవిత– లింగమూర్తి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జి కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమత, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిగూడ గేటు వద్ద బస్సులు పాలని డిపో మేనేజర్ కి ఉప సర్పంచ్ కావ్య వెంకట్ రెడ్డి వినతి



**విజేత, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 :–** ఉప్పరిగూడ గ్రామ ఉపసర్పంచ్ కావ్య వెంకటరెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాతకి వినతి పత్రం అందించారు. గ్రామ ప్రజలు ప్రతిరోజు బస్సులు ఉప్పరిగూడ గేటు దగ్గర ఆపడంలేదు అని గ్రామస్తులు తెలిపిన వెంటన బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి అర్జున్ రెడ్డికి సమాచారం అందించి వెంటనే ఆయన ఆదేశానుసారం గ్రామ ఉపసర్పంచ్ కావ్య వెంకటరెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఉప్పరిగూడ గ్రామ ప్రజలు చాలా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు ఇబ్రహీంపట్నం డిపో నుండి ఫస్ట్ స్టాప్ హైదరాబాదు నుంచి లాస్ట్ స్టాప్ కాబట్టి ఉప్పరిగూడ గేట్ వద్ద ప్రతి బస్సు ఆపాలని వినతి పత్రం ఇచ్చారు. ఉప్పరిగూడ గేటు వద్ద బస్సులు ఆపిస్తామని డిపో మేనేజర్ సుజాత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, గ్రామ పెద్దలు ఏన్ను వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏన్ను లావణ్య శేఖర్ రెడ్డి, నరకుడు మహేందర్, మడుపు పద్మ మునేదర్, శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు జక్కుల శివ కుమార్ యాదవ్, బీజేపీ బూత్ అధ్యక్షులు యంపల్ల ప్రభాకర్ రెడ్డి, నల్లోల వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ని సన్మానించిన ట్రస్మా కార్యవర్గ నాయకులు



**విజేత మామడ:** నిర్మల్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ జి. జానకీ షర్మిల ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి స్కోచ్ అవార్డును గెలుచుకున్నారు. మహిళల రక్షణ, భద్రత కోసం ఆమె ప్రవేశపెట్టిన "పోలీస్ అక్క" కార్యక్రమానికి ఈ అవార్డు లభించింది. ఈసందర్భంగా శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ జానకి షర్మిలను కార్యవర్గ సభ్యులతో కలిసి సత్కరించి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, శ్యాంప్రకాశ్, షబ్బీర్, జిశాన్ అలీ, సియసత్ అజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం అందించిన మారేపెల్లి మల్లేష్..

హామీ ఇచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు:



**విజేత:టేకుమట్ల :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజల జిల్లా కేంద్రానికి పోవాలంటే ఇబ్బందికరంగా ఉందని సిపిఐ ఎం.ఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారే పెల్లి మల్లేష్ వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే డి ఎం తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారు చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐ సి డి ఎస్ ఆఫీస్ ఉందని తక్షణమే ఉపయోగం లోకి తేవాలని గతంలో ఇక్కడే అంగన్వాడి కార్యకర్తల ఆయా కార్యకర్తల మీటింగ్లు సమావేశాలు జరిగేవని ఈ ఆఫీసును జిల్లా కేంద్రానికితరలించడం వలన అంగన్వాడీ కార్యకర్తలు ఆయా కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు తక్షణమే ఇక్కడికి తరలించాలని ఆయన దృష్టికి తీసుకుపోగా తరలిస్తానని చెప్పేసి హామీ ఇవ్వడం జరిగింది ఎమ్మెల్యే కి పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు.

# జనగణన 2027కు సన్నాహాలు..

ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం..

తహసిల్దార్ ప్రభుదాస్



**విజేత: పెద్ద శంకరంపేట్ :** జిల్లాలో జనగణన 2027 నిర్వహణకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మొత్తం 88 మంది పాల్గొంటుండగా, వీరిని రెండు బ్యాచ్‌లుగా విభజించారు. ప్రతి బ్యాచ్‌లో 44 మంది చొప్పున శిక్షణ పొందుతున్నారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో హెచ్‌ఎల్‌బీ (ఎశీబంవశ్రీఱఅస్త్ర దీశ్రీశీచిని) మ్యాపింగ్ ఎలా చేయాలి, సర్వే ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. అలాగే 33 కాలములతో ఉన్న ఫార్మాట్‌ను సరైన విధంగా ఎలా నింపాలి అనే విషయాలను వివరంగా బోధిస్తున్నారు.శిక్షణ సమయంలో పాల్గొనేవారికి ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని కూడా అధికారులు కల్పిస్తున్నారు. పాల్గొనేవారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసి, ఆరు రోజులపాటు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆర్డీవో తదితర ఉన్నతాధికారులు పరిశీలించే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. జనగణన పనులను ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.

## సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్



**విజేత గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన దేవరపల్లి రెండవ వార్డుకు చెందిన కొడమంచిలి సతీష్ కుటుంబ సభ్యులను దేవరపల్లికి చెందిన దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్ యూత్ సభ్యులు శనివారం సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సతీష్ కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా 26 కేజీ ల బియ్యం బస్తా. నిత్యవసర కూరగాయలను సతీష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిన లీలా కృష్ణ గంగాధర్. తంగేళ్ల నాగేంద్ర. మోదుగ ఏసు . పిల్లా సురేష్. గోప న బోయిన దుర్గాప్రసాద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## చిలకలూరిపేటలో 26 వ వార్డు లో గృహప్రవేశ వేడుక రిబ్బన్ కట్ చేసిన ప్రదాత మండలనేని చరణ్ తేజ







**విజేత చిలకలూరిపేట :** పట్టణంలోని 26వ వార్డు నివాసి మీసాల సాయికుమార్ మహేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రదాత మరియు యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూ, ఒక సామాన్యుడు తన సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం ఎంతో అభినందనీయమని, సాయికుమార్ కుటుంబం ఈ నూతన గృహంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. చరణ్ తేజ రాకతో వార్డులో సందడి నెలకొంది, స్థానిక ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ వేడుకలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మునీర్ హసన్, నాయకులు వెంకటస్వామి, కోటా సాంబ, అచ్చుకోలా వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు 26వ వార్డుకు చెందిన వీర మహిళలు, పెద్ద సంఖ్యలో జనసైనికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయికుమార్ మహేష్ కుటుంబ సభ్యులు అతిథులను మర్యాదపూర్వకంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## షాలెం రాజు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండలనేని చరణ్ తేజ



**విజేత చిలకలూరిపేట :** పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం 'తండ్రి సన్నిధి' దైవ సేవకులు షాలెం రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రదాత మండలనేని చరణ్ తేజ మీడియా ముఖంగా షాలెం రాజు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ.. ప్రభువైన ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ మార్గంలో నడుస్తూ, సమాజంలోని అనేకమందిని ఆధ్యాత్మిక బాటలో నడిపిస్తున్న గొప్ప వ్యక్తి షాలెం రాజు ని కొనియాడారు. తనదైన సేవా దృక్పథంతో, అచంచలమైన దైవభక్తితో ఆధ్యాత్మిక రంగంలో ఆయన ఎనలేని పేరు ప్రఖ్యాతలు గడించారని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా చరణ్ తేజ ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి కేపీ వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే, అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగంగా వాహనం నడపడం వల్ల డ్రైవర్ మాత్రమే కాకుండా ఇతర వాహనదారులు, పాదచారులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని హెచ్చరించారు. కాబట్టి ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సురక్షితంగా తమ గమ్యానికి చేరుకోవాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు.

## అప్పు మొత్తం తీర్చినా ఆన్ లైన్ లో మాత్రం తీరలేదు.

### రుణం కోసం ఇతర బ్యాంకులకు వెళ్లిన రైతుకు చేదు అనుభవం.



**విజేత, ఇబ్రహీంపట్నం : -** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో రుణం పూర్తిగా చెల్లించినా, ఆన్‌లైన్‌లో ఇంకా బాకీ ఉన్నట్లు చూపిస్తుండటంతో ఓ రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాచారం మండలం ధర్మన్నగూడకు చెందిన బండ చెన్నయ్య ఇబ్రహీంపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో తీసుకున్న అప్పును క్లియర్ చేశారు. అయితే, ఇతర బ్యాంకులలో రుణం కోసం వెళ్లగా మీలోన్ ఇంకా 'క్లోజ్' కాలేదని చెప్పడంతో ఆయన అవాక్కయ్యారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య తలెత్తిందని, తక్షణమే రికార్డులు సరిచేసి తనకు న్యాయం చేయాలని సదరు రైతు బ్యాంకు అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయంపై బ్యాంకు అధికారులను వివరణ కోరగా భూభారతి టెక్నికల్ సమస్యల వల్ల ఈ సమస్య ఏర్పడిందని ఈ విషయంపై హెడ్ ఆఫీస్ కి కంప్లీట్ కూడా రాశామని ఈ విషయంలో మేము చేసేది ఏమీ లేదని చేతులు ఎత్తేశారు.

# భూగర్భ జలాల పెంపు ప్రజల కనీస బాధ్యత : ప్రత్తిపాటి







ప్రభుత్వ భవనాలతో పాటు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి.

ఎల్ నినో, వాతావరణ మార్పులతో భవిష్యత్ లో నీటి కొరత ఏర్పడవచ్చు.

ప్రజలు నీటి పొదుపుతో పాటు.. నీటి సంరక్షణపైనా దృష్టి పెట్టాలి.

పరిశుభ్రత.. నీటి భద్రతను ప్రజల జీవన విధానంగా మారాలి.

స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

పారిశుధ్య సిబ్బంది, ప్రజలతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే

**విజేత,చిలకలూరిపేట :** పరిశుభ్రత..నీటి భద్రతను ప్రజలు తమ జీవనవిధానంగా మార్చుకోవాలని, భూగర్భ జలాల పెంపు దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, పారిశుధ్య సిబ్బంది, ప్రజలతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో తవ్విన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం నీటి భద్రత.. పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్, సచివాలయ సిబ్బందికి ప్రత్తిపాటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల సంరక్షణ చర్యల్ని సమర్థవంతంగా అమలుచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారని, గతంలోనే ఆయన ఇంకుడు గుంతల తవ్వకంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, జన్మభూమి కార్యక్రమంతో నీటి పొదుపు మార్గాలను ప్రజలు పాటించేలా చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజలు పరిసరాల శుభ్రతపై ఎంత శ్రద్ధ పెడుతున్నారో, నీటిభద్రతపైనా అంతే శ్రద్ధ పెట్టాలని, ఆ దిశగా మున్సిపల్ , స్వర్ణ వార్డు సిబ్బంది ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంత ఉండేలా చూడాలని, వర్షపు నీటితో పాటు, ఇళ్లలో వాడుకునే వృథానీరు కూడా భూమిలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛ చిలకలూరిపేట ర్యాంకింగ్స్ లో మన మున్సిపాలిటీ రాష్ట్రంలోనే రెండోస్థానంలోనిలిచిందన్న ప్రత్తిపాటి. ప్రజలు, పురపాలక సిబ్బంది సంయుక్త సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. భవిష్యత్ లో రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలవాలన్న లక్ష్యంతో పురపాలక సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, లక్ష్యసాధనకు ప్రజలు కూడా నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, ఎమ్మార్వో హుస్సేన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విజేతలను అభినందించిన కళాశాల యాజమాన్యం







**విజేత గోపాలపురం :** సమిష్ఠ కృషి ఫలితంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో దేవరపల్లి ఆనంద్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థలు విజయకేతనం ఎగరవేశారు ఎంతో అభినందనీయమని ఆనంద్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కళాశాల కరస్పాండెంట్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు శనివారం ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అభినందన సభ శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం విక్రమ్అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల వ్యవస్థాపకులు డి సువర్ణరాజు మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనమని అన్నారు తమ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా జాతీయ రాష్ట్రస్థాయి అనేక పత కాలు సాధిస్తున్నారని ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలలో 161 మంది విద్యార్థులు 80 శాతం మార్కులు పైబడి సాధించటం ఎంతో అభినందనీయమని ఆనంద్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు కళాశాల కరస్పాండెంట్ డి సువర్ణ రాజు పేర్కొన్నారు తల్లిదండ్రులు నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టారని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను అభినందించారు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్.డి ఆనంద్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కళాశాల యాజమాన్యం సమకూర్చిందని పరీక్ష ఫలితాలకు అధ్యాప క బృందం ఎంతో కష్టపడిందని అలాగే విద్యార్థులు కూడా ఎంతో శ్రమించి ఫలితాల్లో మంచి విజయాలు సాధించారని కారు కార్పొరేట్ సంస్థ దీటుగా మంచి ఫలితాలు సాధించాలని తమ కళాశాలలో చదివే వారందరూ ప్రభుత్వం పాఠశాలలో చదివి వచ్చేవారేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు అసమాన్య విద్య అందిస్తున్న ఏకైక విద్?

# 111G O లో అక్రమ వెంచర్లు



కనకమామిడిలోసర్వేనెంబర్ 104, నజీబ్ నగర్ 73,74

విలేకరులకు నోటీసులు చూపించను

ఎవ్వరికైనా చెప్పుకోండి అంటున్న కనకమామిడి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి

వెంచర్ నిర్వాహకులకు సహకరిస్తున్న పంచాయతీ సెక్రటరీ

అంటూ గ్రామంలో ఆరోపణలు



**చేవెళ్ల, విజేత :** 111G O లో అక్రమ వెంచర్లు, నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.నిబంధనలకు విరుద్ధంగా చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాలను నేలమట్టం చేస్తాం'ఇది పంచాయతీ రాజ్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట.కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. వెంచర్ల నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదు చేసినా ఒత్తిడి తెచ్చినా కేవలం నోటీసులతో సరిపెడుతున్నారే తప్ప, ఆపై చర్యలకు వెళ్లడం లేదు. ఇదే సమయంలో సదరు షోకాజ్ అందుకున్న నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు కొందరు అధికారులు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే నోటీసులు ఇచ్చాము, తరువాత చర్యలు తీసుకుంటాం అని స్థానిక పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

**అక్రమ నిర్మాణాలు ఇలా..**

ఒక నిర్మాణం చేపట్టాలంటే ముందు ఆ స్థలం (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ) నాలా కన్వర్షన్ చేయాలి. ఆ తరువాతే వెంచర్ అయినా ప్లాట్ అయినా నిర్మాణం చెయ్యాలి. కాని ఇక్కడ 111G O గ్రామాలలో పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా 111GO పరిధిలోని మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ రెవెన్యుపరిధిలో సర్వే నెంబర్ 104, నజీమ్ నగర్ 73,74 లలో 8 ఎకరాల 36 గుంటల భూమిలో 111GO నిబంధనలకు పాతరేసి అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతుంది. ఫామ్ ల్యాండ్ పేరుతో రోడ్ల నిర్మాణాలు చేస్తూ పక్కా వెంచర్ నిర్మిస్తున్నారు. ఈ అంశాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి, మండల పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినప్పటికి అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**కనకమామిడి పరిధిలో అక్రమాలకు సెక్రటరీ అండదండలు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని 111 జీవో లోని కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో గత కొన్ని నెలలుగా అక్రమ వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 9న అక్రమవెంచర్ కు సంబందించి ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డిని వివరణ కోరగా నేను చూస్తానని చెప్పారు. 8 రోజులైన ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం నోటీసులు ఇవ్వలేదు. గ్రామపరిధిలో వెలుస్తున్న అక్రమ వెంచర్స్, నిర్మాణాలకు సెక్రటరీ పూర్తి సహకారం ఉందని స్థానికంగా వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ. జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమ వెంచర్ల, నిర్మాణాలపై దృష్టిపెట్టాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.

# టిడిపికి మరింత బలం లోకేష్ తోట సీతారామలక్ష్మి....





**విజేత,భీమవరం:** భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుండి ప్రజా సమస్యల అర్జీలను భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి టిడిపి నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన టిడిపి జాతీయ, రాష్ట్ర కమిటీ నాయకులకు అభినందనలు తెలుపుతూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ ఎంపిక టిడిపి చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని లోకేష్ టిడిపికి మరింత బలమని తెలిపారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పోలిట్ బ్యూరో సభ్యునిగా ఎంపికైన టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు భీమవరం నియోజకవర్గం నుండి నియమితులైన జాతీయ ఉపాధ్యక్షురాలు పీతల సుజాత రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావులకు అభినందనలు తెలిపారు. టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నవశకానికి వారధిగా నారా లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టడం హర్షనీయమని నూతన కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువగళం స్ఫూర్తితో నారా లోకేష్ యువనేత తిరిగిలేని శక్తిగా రూపాంతరం చెందారని నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశంపార్టీ మరింత బలపడనున్నదని తెలిపారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్ర రాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల నుండి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని నియోజవర్గ ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు ఏఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజు టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ రజక మరియు ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల నాగబాబు భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం భీమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు మాజీ కౌన్సిలర్లు చల్లబోయిన వెంకట సుబ్బారావు బొక్క చంద్రమోహన్ క్లస్టర్ ఇంచార్జిలు యరకరాజు గోపాలకృష్ణరాజు పడమట సోమేశ్వరరావు నేదునూరి గంగాధర్ తిలక్ టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ గంధం రాధాకుమారి గుల్లంకి శ్రీలక్ష్మీ షేక్ రజియా బేగం కోళ్ల చినసీతారాం కొండ్రు శ్రీనివాస్ మిర్తిపాటీ గున్నేశ్వరరావు పాలరామకృష్ణ బొక్క శ్రీనివాస్ మల్లుల పరమేశ్వరరావు చింత కనకయ్య గోల్తి గణపతి గ్రామ, వార్డు కమిటీల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర లీగల్ సెల్, ఎస్సి సెల్ సెక్రటరీగా అశోక్ బాబు, విజయరాజు నియామకం...

### అశోక్ బాబు, విజయరాజు లను సత్కరించిన అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ...



**విజేత,భీమవరం :** డా బిఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు వైఎస్సార్ సిపి రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలో నియమితులు కావడం హర్షించదగ్గ విషయమని డా బిఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ఫౌండర్ కోనా జోసెఫ్ అన్నారు. రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీగా బడుగు అశోక్ బాబు, రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీగా బొకూరి విజయరాజు నియమితులైన సందర్భంగా అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ భీమవరం శాఖ కార్యాలయంలో వారిని సత్కరించారు. జోసెఫ్ మాట్లాడుతూ ఎన్నోఏళ్ళుగా అశోక్ బాబు, విజయరాజు లు అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీలో విశేష సేవలందించారని, కమిటీ బలోపేతంలో వారి సేవలు ఎనలేనివని, వారు మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ గౌరవాధ్యక్షులు కేసి రాజు, జిల్లా అధ్యక్షులు ఈది రవికుమార్ మాట్లాడుతూ పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, రానున్న రోజుల్లో మరెన్నో పదవులను పొందాలని వారిని అభినందించారు. అనంతరం అశోక్ బాబు, విజయరాజు లను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ ఆదార్ రాజు, జనరల్ సెక్రటరీ గాతల సందీప్, సెక్రటరీ కమలకర్, సభ్యులు సామ్యూల్, దాస్, కోరం ముసలయ్య, పిల్లి ముసలయ్య, గాదిరాజు రామరాజు, పాలవెల్లి మంగ, విజయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగొట్టిముక్ల గ్రామానికి కానుకగా వైకుంఠ రథం అందజేసిన ప్లేమ్మింగ్ కంపెనీ యాజమాన్యం.!

గ్రామ సర్పంచ్ ఎం, నవీన్ ముదిరాజ్ పాలకవర్గం

సభ్యులకోరిక మేరకు!!

**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టిముక్కుల గ్రామంలోగత రెండు నెలల క్రితం ఫ్లెమింగ్ కంపెనీ ఎండి ప్రకాష్,రాంకుమార్ హెచ్ఆర్ మనోహర్, రాజేందర్ ను గ్రామ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ మరియు పాలకవర్గం సభ్యులు కలిసి గ్రామానికి వైకుంఠ రథం కావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మీ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి రెండు నెలల లోపల వైకుంఠ రథం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శనివారం రోజు నా 3 లక్షల రూపాయలతో చేయించిన వైకుంఠ రథన్ని కంపెనీ హెచ్ ఆర్ రాజేందర్ పెద్ద గొట్టిముకుల గ్రామ సర్పంచ్ యం.నవీన్ మరియుమాజీ ఎంపీటీసీ ధర్మారెడ్డి పాలకవర్గం సభ్యులందరికీ అప్పజెప్పడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో కూడా గ్రామాభివృద్ధి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆంజనేయులు వార్డు సభ్యులు బేరి సాయి కుమార్, కాళ్ళ హరీష్, మంత్రి ఎలెందర్,చాకలి ఎలెందర్ నాయకులు మురళీ,మనోహర్ రెడ్డి, వీరా రెడ్డి, బొడ్డు మల్లేశం, బింగి కృష్ణ,కమ్మి నాగేష్, మాసయ్య పోచయ్య ,సామల వెంకటేష్, మోకాల శ్రీనివాస్, జంగం మల్లేశం, అరవింద్ రెడ్డి, అనిల్ రెడ్డి,మంగలి అజయ్,మాదారం రాజశేఖర్, మంగలి శ్రీనివాస్,చంద్రా రెడ్డి, జిట్ట నాగరాజు,మాదారబోయిన రమేష్,మంగలి నిఖిల్,మోకాల కిరణ్, సామల రాము, మాదారబోయిన మల్లేశం, కల్పగురి ఆనంద్, అబ్బసాన్ని బాలు యాదవ్, వాకిటి పెంటా రెడ్డి,కొత్తల మల్లేష్, కమ్మరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

## సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి



**విజేత, తరిగొప్పుల :** ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలనీ సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శనివారం పోలీస్ శాఖ సహకారంతో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్లు ధరించి ప్రయాణిస్తే కలిగే ప్రయోజనాలు, ధరించకపోతే కలిగే అనర్థాలను సిఐ అబ్బయ్య వివరించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ఎస్సై గూగులోతు శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# వై యస్ ఆర్సిపి పార్టీని గ్రామ మండల స్థాయిలో యూత్ వింగ్ ను బలోపేతం చేయడమే ప్రథమలక్షం అభివర్షిత్ రెడ్డి



**విజేత రామసముద్రం :** వైయస్ ఆర్సీపీ పార్టీని గ్రామమండల జిల్లాస్థాయిలో యూత్ వింగ్, స్టూడెంట్ వింగ్ ను బలోపేతం చేయడమే నా ప్రథమ కర్తవ్యమని రామసముద్రం మండలంలోని అరికల గ్రామ పంచాయతీ గొల్లపల్లె గ్రామానికి చెందిన ఎంపిటీసీ రమణారెడ్డి తనయుడు సి అభివర్షిత్ రెడ్డి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి,ఉద్యోగ అవకాశాలపై పరిష్కరించడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోరావడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర వహిస్తుందని విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరసనలు ర్యాలీలు మరియు చైతన్య కార్యక్రమంలో పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ యువత రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పార్టీ బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశమని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట్ మిథున్ రెడ్డి సూచనలు మేరకు మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ ఆదేశాలు మేరకు పార్టీ బలోపేతం చేయబడుతుందని, ప్రతి గ్రామంలో వై యస్ ఆర్సీపీ స్టూడెంట్ వింగ్, యూత్ వింగ్ ఉండాలని, విద్యార్థుల సమస్యలు ఫీజు రీయంబెర్స్మెంట్ పై పోరాటం చేస్తామని జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి సి. అభివర్షిత్ రెడ్డి వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

## సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి



**విజేత, తరిగొప్పుల :** ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలనీ సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శనివారం పోలీస్ శాఖ సహకారంతో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. హెల్మెట్లు ధరించి ప్రయాణిస్తే కలిగే ప్రయోజనాలు, ధరించకపోతే కలిగే అనర్థాలను సిఐ అబ్బయ్య వివరించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ఎస్సై గూగులోతు శ్రీదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజు ల పోరుబాట బిసి ఏ లో చేర్చాలి..

## ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు తలారి వీరప్ప






**విజేత తాండూరు :** ముదిరాజ్... ముదిరాజ్ లను బిసి-డి నుంచి బిసి ఏలో చేర్చాలని ముదిరాజ్ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తలారి వీరప్ప ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి హైదరాబాద్ గన్ పార్క్ వద్దకు మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కోట్ల పుష్పలత ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన పాద యాత్రలో ఆయన పాల్గొ న్నారు.. ఈ సందర్భంగా వీరప్ప ముదిరాజ్ మాట్లాడుతూ... తెలంగాణలో ముదిరాజులు రాజకీయంగా ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. కావున ప్రభుత్వం ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఎ చేర్చి న్యాయం చేయాలని కోరారు. కోట్ల పుష్పలత ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రతి ముదిరాజులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా ముదిరాజులు కదలి రావాలని కోరారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ముదిరాజ్ బిడ్డల బావి తరాల అభ్యున్నతి కోసం ప్రతి ముదిరాజ్ బిడ్డ పోరాటం చేయాలని తెలిపారు.

# స్నేహానికి చిరునామా సహకమాండెంట్ నరసింహకు ఘన సన్మానం



**విజేత,సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం, గంగారం గ్రామ 15 వ పోలీస్ బెటాలియన్లో ఐదేళ్ల పాటు సహకమాండెంట్గా విశేష సేవలందించిన నరసింహ హైదరాబాద్ బెటాలియన్కు బదిలీ అవుతున్న సందర్భంగా విశ్వశాంతి విద్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, నరసింహ తన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించడమే కాకుండా, పోలీస్ సిబ్బంది, అధికారులతో పాటు ప్రజలతో కూడా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ ఆదర్శప్రాయ అధికారిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని నరసింహను శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, ఆయన సేవలను అభినందించారు.

# సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయల వేలం



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు ప్రోగు చేసుకొనుటకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చొల్లేటి శంకరయ్య ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ పాము సత్యనారాయణ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో జాతర బ్రహ్మోత్సవాల మాసం రోజులపాటు కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కును హుజురాబాద్ కు చెందిన మోట పోతుల రాకేష్ 45,100 రూపాయలకు దక్కించుకున్నారు.అలాగే కొబ్బరికాయ వక్కలు ప్రోగు చేసుకునే హక్కును 8వేల ఒక వందకు దక్కించుకున్నారని ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు.బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 27నుండి మే 5వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో రాజ్ కుమార్,ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య లు వివరించారు. బ్రహ్మోత్సవాలను గతంలో కంటే ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత,ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు, ఆలయ ధర్మకర్తలు గందె రాజయ్య,జీల సంపత్, శేషం నరసింహాచార్యులు, ఎనగందుల శారద, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం



**విజేత.దేవరకొండ :** దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసింది. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం.మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుంది నక్క వెంకటేష్ యాదవ్ మాజీ పార్లమెంట్ కన్వీనర్

# కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ పోతుగంటి శశిధర చారి, ప్రిన్సిపల్ పోతుగంటి స్వప్న చారి దంపతులు శనివారం దాన బస్తాలను అందజేశారు. వారి 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతలకు దాన బస్తాలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోట గుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన శశిధరాచారి, స్వప్న దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ తెలిపారు.ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్పెషల్ టైం టేబుల్ తో కూడిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేశామని విద్యార్థులు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సప్లమెంటరీ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని కోరారు.

# జిల్లాలో 55 బ్లాక్ స్పాట్లను సందర్శించిన సీపీ సాయి చైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గల 55 బ్లాక్ స్పాట్లను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు ప్రధాన కారణాలైన అధిక వేగం, రోడ్డు వంపులు, స్పష్టమైన సూచిక బోర్డుల లేమి, రాత్రివేళలలో తగిన లైటింగ్ లేకపోవడం వంటి అంశాలను గుర్తించారు. వీటిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. బ్లాక్ స్పాట్లలో తక్షణ చర్యలుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ఫ్లోరోసెంట్ పెయింటింగ్, రేడియం స్టిక్కర్ తో కూడినటువంటి పోలీస్ కటౌట్ ల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, రోడ్డు మార్కింగ్‌లు స్పష్టంగా వేయడం, స్ట్రీట్ లైటింగ్ మెరుగుపరచడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణను పెంచి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బుర్కపల్లెలో అగ్ని ప్రమాదం

రైతు కైలాష్ సెనలో మంటలు చెలరేగి కలకలం

గ్రామస్థుల సమయస్ఫూర్తితో అదుపు

ప్రాణ నష్టం లేకుండా తప్పిన భారీ ప్రమాదం.





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బుర్కపల్లె గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి చెందిన రైతు కైలాష్‌కు చెందిన సెన్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయితే కొంత ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ట్రాఫిక్ పోలీసుల రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, అర్రివ్ అలీవ్ కార్యక్రమంలో శనివారం ఇబ్రాహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద బ్లాక్‌స్పాట్ ప్రాంతంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చి.జితేందర్ రెడ్డి బైక్ రైడర్లు, కారు డ్రైవర్లు, ప్రజలలో హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం, స్పీడ్ కంట్రోల్, ట్రాఫిక్ నియమాలు పాటించడం గురించి అవగాహన కల్పించారు. అలాగే ఎ.వి.ఎన్ గ్లోబల్ లేక్ వ్యూ ఫీల్డ్ స్కూల్ వద్ద స్కూల్ బస్సులు చెక్ చేసి, స్పీడ్ గవర్నర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రైవర్ లైసెన్స్, బస్సు అటెండెంట్ ఉన్నారా లేదా అని పరిశీలించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు.

# పెద్దలింగాపూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని పెద్దలింగాపూర్ ఉప మండల కేంద్రం లోని దుబ్బ రాజరాజేశ్వర దేవాలయం ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణ కోసం వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యుల సమావేశం లో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు,కాసుపాక కిషన్,పాల్గొన్నారు.ఈ నిర్వహణ సమావేశం లో ఉప మండలంలోని 9 గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందూ సమ్మేళనం నిర్వహణ నిమిత్తం హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు. పెద్ద లింగాపూర్ ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులుగా పండుగ లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా కరికే నవీన్ కుమార్,కోశాధికారి కంకటి శ్రీకాంత్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు పండుగ లక్ష్మణ్ హిందూ సమ్మేళన సమితి ఉపాధ్యక్షులను,కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను నియామకం చేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమం ఈ నెల 26 తేదీ న ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు దుబ్బ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలి



### పాఠశాల బస్ డ్రైవర్లకు సూచించిన ఎస్సై శ్రీనివాస్ గౌడ్

**విజేత,పాపన్నపేట :** రోడ్డు భద్రత నియమాలు పాటించి, పాఠశాల విద్యార్థులను సురక్షితంగా గమ్యం చేర్చాలని పాపన్నపేట ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ బస్సు డ్రైవర్ లకు సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ అలీవ్" కార్యక్రమం ద్వారా బస్సు డ్రైవర్లు, పాఠశాల సిబ్బందికి భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫుట్ పాత్ ప్రయాణం చేయకుండా ఎంట్రీ డోర్ మూసిన తర్వాతే బస్సు కదిలించాలన్నారు. పిల్లలు బస్సు దిగిన తర్వాత బస్సు అటెండర్లు జాగ్రత్తగా రోడ్డు క్రాస్ చేయించాలన్నారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రతి పౌరుడు బాధ్యతగా 108 సమాచారం అందించి గోల్డెన్ అవర్ లో బాధితులను హాస్పిటల్ కి చేరేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. ఎవరికి వాళ్లు స్వతహగా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చున్నారు. ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్లు, మైనర్లు డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, టర్నింగ్ పాయింట్ వద్ద క్రాసింగ్ లు చేయడంవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్, బస్సు డ్రైవర్లు,బస్ హెల్పర్స్, పాఠశాల, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడిచన్ పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి గ్రామంలో కొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ఎర్ర వెంకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, రైతులు, గ్రామ కార్యదర్శి, ఎఈఓ, సొసైటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలను తెలుసుకోండి

### అసత్య ప్రచారాలకు ప్రాధాన్య త ఇవ్వద్దు జనసేన నాయకులు

**విజేత (తాడేపల్లిగూడెం) :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: సామాజిక మాధ్యమాలలో రెండు రోజులగా వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా వాస్తవాలను గ్రహించాలని ప్రజలకు, పాత్రికేయులకు జనసేన అధికార ప్రతినిధి సజ్జా సుబ్బు విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జనసేన నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశంలో జనసేన నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ గురించి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తదితర ప్రముఖులకు ఫిర్యాదు చేసినట్టుగా ఎలాంటి ప్రామాణికాలు లేని ఒక తప్పుడు లేఖను మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని, ఇలాంటి విష ప్రచారాలను ప్రోత్సహిం చకూడదన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిజాయితీ గురించి రాజకీయ వర్గాల కంటే ప్రజలకు బాగా తెలుసని, ప్రజల విశ్వాసమే ఆయనకు శ్రీరామరక్షగా నిలుస్తుందని అన్నారు. ఆ ఫిర్యాదు చేసిన ట్టుగా చెబుతున్న రవికిరణ్ అనే వ్యక్తి జనసేనలో లేడ న్నారు. అసలు ఆ ఫిర్యాదు లేఖలో అతని చిరునామా, సంతకం



తదితర వివరాలు లేవని, అటువంటి తప్పుడు లేఖను ఎలా ప్రసారం చేశారని ప్రశ్నించారు. రేటింగుల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రసారం చేయటం వల్ల సమాజానికి జరిగే నష్టం గురించి మీడియా ఆలోచించాలని వారు కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని, అక్షరమే ఆయుధంగా సమాజ హితానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పెద్ద ఎత్తున చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ,ధార్మిక కార్యక్రమాలను ప్రసారం చేయాలని కోరారు. ఎమ్మెల్యేకు ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక, ఎవరో గిట్టని వ్యక్తులు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని పోలీసు వారికి ఫిర్యాదు చేసి దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టవలసిందిగా కోరుతామని వారు చెప్పారు. సమావేశంలో జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తన పల్లి కాశీ,మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, ద్వారకాతిరుమల పాలకవర్గ సభ్యురాలు కసిరెడ్డి మధులత, చేపల రమేష్, అడబాల రామారావు, మద్దాల మణికుమార్, నీలాపాల దినేష్ , నల్లగంచి రాంబాబు, ముఖేశ్ పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రభుత్వం మాదే

### ఎమ్మెల్యే మేడిపల్లి



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలలను నిజం చేసే ప్రజా ప్రభుత్వం మాదేనని నిజమైన పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ మానస గంగయ్య పిట్టల వెంకటేష్ స్థానిక నాయకులు ముద్దశీ తిరుపతి మండల నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**విజేత తాడేపల్లిగూడెం (ఆకివీడు), పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆకివీడు కైకలూరు రోడ్డులో రిలయన్స్ డిజిటల్ వెనక వైపు గల ఇండియన్ డిజిటల్ స్కూల్స్ గ్రూప్ లో భాగంగా ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆకివీడు నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి, ఎస్సై హనుమంతు నాగరాజు, పీడియాట్రిషన్ డాక్టర్ సమీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమానికి ముందుగా అతిథులచే స్కూల్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేయించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక, నృత్య, వేషధారణ,కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ముఖ్యంగా విద్యార్థుల్లో మనోస్థైర్యాన్ని నింపే కరాటే కార్యక్రమాలు ఔరా అనిపించాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండాలన్నారు అదేవిధంగా స్వీయ రక్షణకు కరాటే లాంటి విద్యను నేర్చుకోవాలని పిలుపునిచ్చా రు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ జివి ప్రసాద్ మాట్లాడుతూ తమ స్కూల్లో విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమా లు స్వీయ రక్షణ కార్యక్రమాలు ఒక భాగమని తద్వారా విద్యార్థులు మానసిక ఉల్లాసం కలిగి ఉంటారన్నారు. విద్యతో పాటు తనకు ఇష్టమైన రంగంలో ముందుకు వెళ్లడానికి ప్రోత్సహించినవార మవుతా మని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించవచ్చని చెప్పారు. తమ స్కూల్లో ఉత్తమ శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థుల్లో చదువుతోపాటు వారి ప్రతిభను గుర్తించి విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాట వేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కీర్తి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యతకు వేదిక.. నేడు తాండూరులో హిందూ సమ్మేళనం

### మల్ రెడ్డిపల్లి కాలనీ హనుమాన్ ఫంక్షన్ వెనుకా ఉన్న ఇండోర్ క్రికెట్ గ్రౌండ్‌లో సమ్మేళనం వేదిక






**విజేత తాండూరు :** హిందూ ధర్మ పరిరక్షణ, సమాజంలో ఐక్యత లక్ష్యంగా తాండూర్ పట్టణంలోని మల్ రెడ్డి పల్లి కాలనీలోని ఫంక్షన్ వెనుకా ఉన్న ఇండోర్ క్రికెట్ గ్రౌండ్‌లో సమ్మేళనం వేదికగా నేడు ఆదివారం తాండూరు పట్టణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిందూ ధర్మం సమాజం కృషి చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) వందేళ్ల ఉత్సవాలను హిందూ సమ్మేళన కార్యక్రమాలను హిందూ సమ్మేళన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు సాయంత్రం 5 గంటలకు తాండూరు పట్టణం మల్ రెడ్డిపల్లిలోని హనుమాన్ ఫంక్షన్ వెనుకా ఉన్న ఇండోర్ క్రికెట్ గ్రౌండ్‌లో సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ సాధు పరిషత్ మార్గదర్శక మండలి సభ్యులు సంత్ శ్రీ సంగ్రామ్ మమరాజ్, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ మాననీయ లింగం శ్రీధర్, దుర్గ వాహిని ప్రాంత సంయోజక్ వాణి సక్కుబాయిలు హాజరవుతున్నట్లు సమితి అధ్యక్షులు మేడిశెట్టి చంద్రకళ జగన్నాథం తెలిపారు. ఈ సమ్మేళానికి హిందూవులు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జలుబు తీవ్రత పెరిగే కొద్దీ RSV సంక్రమించే ప్రమాదం పెరుగుతుందా?

శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. శీతాకాలం ప్రారంభమైంది. తక్కువ ఉష్ణోగ్రతలు అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ సీజన్‌లో శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ కేసులు వేగంగా పెరుగుతాయి. అంటే ఏమిటి? శీతాకాలంలో కేసులు ఎందుకు పెరుగుతాయి? ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, మేము ఢిల్లీలోని లోని పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ హిమాన్షు భదాని ఈ వైరస్ గురించి వివరంగా వివరించారు. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ఊపిరితిత్తులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని డాక్టర్ హిమాన్షు వివరించారు. ఇది చాలా సాధారణం. చాలా మంది పిల్లలు రెండు సంవత్సరాల వయస్సులోనే ఇన్ఫెక్షన్ బారిన పడతారు. ఇది పెద్దలకు కూడా సోకుతుంది. అయితే పిల్లలలో కేసులు ఎక్కువగా కనిపిస్తాయి. కొంతమందిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. వీరిలో 12 నెలలు, అంతకంటే తక్కువ వయస్సు ఉన్న శిశువులు, ముఖ్యంగా వివిధ వ్యాధులతో సతమతమయ్యే శిశు వులు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు ఉన్నవారు ఉన్నారు. ఏడాది పొడవునా %=ాం% కేసులు కనిపిస్తాయి. కానీ శీతాకాలంలో అవి కొద్దిగా పెరుగుతాయని డాక్టర్ హిమాన్షు వివరించారు . ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, %=ాం% ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది, దీని వలన వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుంది. విటమిన్-డి లోపం కూడా ఈ సీజన్‌లో వైరస్ ప్రమాదాన్ని పెంచుతుంది. కి చెందిన చాలా కేసులు పిల్లలలో సంభవిస్తాయని,



వైరస్ కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుందని, గరిష్టంగా రెండు వారాలు పడుతుందని డాక్టర్ హిమాన్షు వివరిస్తున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, దాని లక్షణాలు తీవ్రంగా ఉండవచ్చు. నిరంతర దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం లేదా గురక వస్తే, మీరు వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఈ సందర్భంలో నిర్లక్ష్యం సహించకూడదని డాక్టర్ హిమాన్షు సూచిస్తున్నారు.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

**చలిగా ఉండటం..**

**తీవ్రమైన ఒళ్లు నొప్పులు..**

**గొంతు నొప్పి**

**ముక్కు కారటం**

**తేలికపాటి జ్వరం**

**వేగంగా శ్వాస తీసుకోవడం**

**ముక్కులు మూసుకుపోవడం**

**నిరంతర ముక్కు కారడం..**

**ఎలా నివారించాలి?**

# టీబీఆర్ సైనిక్ స్కూల్‌కు జాతీయ స్థాయి గుర్తింపు




**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** విద్యా రంగంలో విశిష్ట ప్రతిభ కనబరుస్తున్న పెంటపాడు మండలం అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్ దేశవ్యాప్తంగా తన ప్రత్యేకతను చాటుకుంది. దేశస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'శిక్షా అవార్డ్స్ 2026'లో భాగంగా, లీడ్ గ్రూప్ వారి పిన్నాకల్ ప్లస్ ఆధ్వర్యం లో చేపట్టిన మూల్యాంకనంలో ఈ పాఠశాల ఆల్ ఇండియా స్థాయిలో 3వ ర్యాంకును సొంతం చేసుకుని రికార్డు సృష్టించింది. ?హైదరాబాద్‌లో వైభవంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టీబీఆర్ సైనిక్ స్కూల్ సీఈఓ టి. రవి కిరణ్ ప్రిన్సిపాల్ కె. లక్ష్మీ కళ్యాణి లీడ్ గ్రూప్ ప్రతినిధుల నుండి ఈ గౌరవప్రదమైన అవార్డును అందుకున్నారు. పాఠశాలలో అమలు చేస్తున్న అత్యున్నత విద్యా ప్రమాణాలు, నూతన బోధనా విధానాలు, విద్యార్థు లలో పెంపొందిస్తున్న క్రమశిక్షణ విలువల ఆధారిత విద్యా వ్యవస్థను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యంగా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల తీసుకుంటున్న చర్యలను నిర్వాహకులు ఈ సందర్భంగా కొనియాడారు. ?టీబీఆర్ సైనిక్ స్కూల్ స్థాపించిన నాటి నుండి నాణ్యమైన విద్యతో పాటు సైనిక పాఠశాలల తరహాలో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఉపాధ్యాయ బృందం అంకితభావం, విద్యార్థుల కఠోర శ్రమ, తల్లిదండ్రుల నిరంతర సహకారమే ఈ అరుదైన విజయానికి పునాదులని పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. చారిత్రాత్మక విజయంపై పాఠశాల చైర్మన్ టి. భోగేశ్వర రావు హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించడం సంస్థకు గర్వకారణమన్నారు. ఈ అవార్డు విద్యా రంగంలో తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ గెలుపు స్ఫూర్తితో మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించే దిశగా అడుగులు వేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి పాఠశాల పేరును తీసుకెళ్లిన యాజమాన్యాన్ని పలువురు విద్యావేత్తలు, స్థానికులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# ముల్తానీ మట్టి ఫేస్ ప్యాక్ ఎప్పుడైనా ట్రై చేశారా?

# చందమామ లాంటి అందం మీ వెంటే..



ముల్తానీ మట్టిని చాలా మంది అమ్మాయిలు ముఖానికి రాసుకుంటారు. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది అదనపు నూనె, మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఇది చర్మం, జుట్టును శుభ్రంగా, మెరిసేలా చేస్తుంది..

ముల్తానీ మట్టి చర్మం నుంచి సెబమ్‌ను గ్రహిస్తుంది. ముఖంపై జిడ్డును తగ్గిస్తుంది. దీనివల్ల చర్మం తాజాగా, మ్యాట్‌గా కనిపిస్తుంది. ముల్తానీ మట్టిని ఉపయోగించడం వల్ల ఇతర ఖరీదైన ఉత్పత్తుల అవసరం తొలగిపోతుంది.



**1 / 5**

ముల్తానీ మట్టి బ్లాక్ హెడ్స్ ను కూడా తగ్గిస్తుంది. దీని సహజ బంకమట్టి చర్మం రంధ్రాల నుంచి మురికి, నూనె, బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ను తగ్గిస్తుంది.

**2 / 5**

ముల్తానీ మట్టి మృతకణాలను తొలగిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఎండ వల్ల చర్మం నల్లబడటాన్ని తగ్గిస్తుంది.

**3 / 5**




ముల్తానీ మట్టి టాన్ తొలగించడానికి, వడదెబ్బ నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై ఉన్న పెద్ద రంధ్రాలను బిగించడానికి సహాయపడుతుంది. ఫలితంగా చర్మం మృదువుగా కనిపిస్తుంది. దీని శీతలీకరణ లక్షణాలు వేసవిలో చర్మాన్ని చల్లబరుస్తాయి. ఎరుపును తగ్గిస్తాయి.

**4 / 5**

ముల్తానీ మట్టి చర్మ అసమానతలను తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన చర్మ ఆకృతిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, పెరుగు, తేనె లేదా పాలు వంటి వాటితో కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయవచ్చు.

# శత్రువు వెన్నులో వణుకుపుట్టించేలా.. 850 కామికేజ్ డ్రోన్లను కొనుగోలు చేయనున్న భారత్! వీటి ప్రత్యేకత ఇదే..



ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలతో, భారత సైన్యం 850 ఆత్మాహుతి (లూటరింగ్ అటాక్) డ్రోన్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డ్రోన్‌లు త్రివిధ దళాలను, ప్రత్యేక దళాలను బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని సైన్యం యోచిస్తోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలను ఆధారంగా చేసుకుని, భారత సైన్యం 850 ఆత్మాహుతి డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ డ్రోన్‌లను త్రివిధ రక్షణ దళాలు, ప్రత్యేక దళాలను బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. భారత సైన్యం ప్రతిపాదన సేకరణ చివరి దశలో ఉంది. ఈ నెల చివరి వారంలో జరగనున్న డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఉన్నత స్థాయి సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రతిపాదన కింద దేశీయంగా అభివృద్ధి చేయబడిన లాంచర్లతో కూడిన సుమారు 850 లూటరింగ్ అటాక్ డ్రోన్‌లను సైన్యానికి అందించనున్నారు. భారత సైన్యం ఇప్పటికే వివిధ వనరుల నుండి సేకరించిన ఇటువంటి డ్రోన్‌లను పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఇప్పుడు భవిష్యత్తులో దాని అన్ని పోరాట విభాగాలను సన్నద్ధం చేయడానికి సుమారు 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. సైన్యంలోని ప్రతి పదాతిదళ బెటాలియన్‌లో ఇప్పుడు ఒక అశ్విని ప్లాటూన్ ఉంటుంది. ఈ ప్లాటూన్ శత్రు స్థానాలపై దాడి చేయడానికి, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగించే డ్రోన్‌లను నిర్వహించడానికి బాధ్యత వహిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత సైన్యం విస్తృతంగా డ్రోన్‌లను ఉపయోగించింది. ఆపరేషన్ మొదటి రోజున భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలలో ఏడింటిని నాశనం చేసింది. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ చర్య జరిగిన విషయం తెలిసిందే.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..!
## ఆ విషయం 10 గంటల ముందే తెలుస్తుంది.. రైల్వే శాఖ అధికారిక ప్రకటన



రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న రైలు టిక్కెట్ల ధృవీకరణ వివరాలు, తొలి రిజర్వేషన్ చార్ట్ రైలు బయల్దేరడానికి 10 గంటల ముందే విడుదల అవుతుంది. ప్రయాణికులు చివరి నిమిషంలో ఆందోళన చెందకుండా, తమ సీటు లేదా బెర్త్ ఖరారైందా లేదా అని ముందుగానే తెలుస్తుంది. ఎక్కడికైనా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే చాలా మంది చేసే పని రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడం. కొంతమంది రెండు మూడు రోజుల ముందే టిక్కెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే అప్పటికే ఆ రైలు టిక్కెట్లు అయిపోయి ఉంటే, వెయిటింగ్ లిస్ట్‌లో ఉంటారు. అలా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి సీట్లు బుక్ అయ్యాయా లేదా అనేది రైలు బయలుదేరే సమయానికంటే 10 గంటల ముందే తెలిసిపోతుంది. ప్రయాణికుల రిజర్వేషన్ వివరాలతో కూడిన తొలి జాబితాలను రైలు బయల్దేరే సమయానికంటే 10 గంటల ముందే సిద్ధం చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన రైల్వే శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. దూర ప్రాంతాల నుంచి వేరే స్టేషన్లకు వెళ్లి రైలును అందుకోవాల్సినవారికి తమ బెర్తు, సీటు ఖాయమైందో లేదో స్పష్టంగా తెలిస్తే చివరిక్షణంలో హైరానా పడాల్సిన పనిలేకుండా రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తెల్లవారుజామున 5.01 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందురోజు రాత్రే రూపొందిస్తారు. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య బయల్దేరే రైళ్ల తొలిచార్టును ఇదే విధంగా తగినంత ముందుగా రెడీ చేస్తారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని జోనల్ కార్యాలయాలకు రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చింది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్.. ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్..




ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. సిబిల్ స్కోర్ రిపోర్టింగ్ విషయంలో పలు మార్పులు చేసింది. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు సిబిల్ స్కోర్ ఎంత ముఖ్యమనేది మనందరికీ తెలిసిందే. మినిమం 700 సిబిల్ స్కోర్ లేకపోతే మీకు లోన్లు, క్రెడిట్ కార్డులు రావు. క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిపిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

**ఒక నెల నుంచి వారం వరకు..**

గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 మసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

**వారం రోజుల్లోనే పెరుగుదల**

గతంలో మీరు లోన్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో ముందస్తుగా చెల్లించినా లేదా క్రెడిట్ కార్డు బిల్లును ముందుగా క్లియర్ చేసినా సిబిల్ స్కోర్‌లో అప్డేట్ కావడానికి చాలా టైమ్ పట్టేది. అప్డేట్ అవ్వడానికి 30 నుంచి 40 రోజులు పట్టేది. ప్రస్తుతం అమల్లో ఉన్న 15 రోజులు పీరియడ్ వల్ల కూడా టైమ్ పడుతుంది. కానీ వారంలోనే అప్డేట్ అవ్వడం వల్ల మీ సిబిల్ అప్‌డేట్ అవ్వడానికి ఎక్కువ సమయం పట్టదు. మీరు ముందుగానే బిల్లు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ వెంటనే అప్‌డేట్ అవుతుంది. ఇక మీ క్రెడిట్ స్కోర్ ఆధారంగా బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లు, టాప్-అప్‌లు లేదా క్రెడిట్ కార్డ్‌లను ఆఫర్ చేస్తూ ఉంటాయి. మీ సిబిల్ స్కోర్ త్వరగా అప్డేట్ వల్ల మీకు లోన్లు త్వరగా మంజూరయ్యే అవకాశలు ఉంటాయి. అంతేకాకుండా తక్కువ వడ్డీకే మీకు లోన్లు లభించే అవకాశం ఉంటుంది.

# ఎస్ఎన్ఎల్ నుంచి మార్కెట్‌ను షేక్ చేసే చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్.. రోజుకు రూ.5తో అన్నీ ఫ్రీ..




త్వరలో క్రిస్మస్, న్యూఇయర్ లాంటి వరుస పండుగలు వస్తున్న క్రమంలో టెలికాం కంపెనీలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రీఛార్జ్ ఆఫర్లు, డిస్కౌంట్లను మొబైల్ వినియోగదారుల కోసం తీసుకొస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలకు పోటీగా ప్రభుత్వ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కూడా ప్రత్యేక ఆఫర్లను తీసుకొస్తుంది. కొత్త ఏడాది వచ్చేస్తోంది. చాలా వస్తువుల ధరలు మారనున్నాయ్. కొన్ని వస్తువుల ధరలు పెరగనుండటంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. రూపాయి పతనంతో మొబైల్ ధరలు వచ్చే ఏడాది పెరగనుండగా.. రీచార్జ్ ధరలను కూడా భారీగా పెంచేందుకు టెలికాం కంపెనీలు రెడీ అవుతున్నాయి. దీంతో మొబైల్ మెయింటెనెన్స్ మరింత పెరగనుంది. ప్రైవేట్ కంపెనీలు రీఛార్జ్ ధరల పెంపుకు రంగం సిద్ధం చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా తక్కువ ధరకు రీఛార్జ్ ప్లాన్స్‌ను తెస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన మరో చవకైన ఓ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

**రోజుకు రూ.5తో చౌకైన ప్లాన్**

బీఎస్ఎన్ఎల్ కొత్తగా రూ.347 ప్లాన్ తీసుకొచ్చింది. 50 రోజుల వ్యాలిడిటీతో కూడిన ఈ ప్లాన్‌లో అన్ లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చు. ఇక రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాతో పాటు 100 ఎస్ఎంఎస్‌లు పంపుకునే సౌకర్యం ఉంది. అంటే రోజుకు రూ.5 కంటే తక్కువ ధరతో మీకు ఈ ప్లాన్ లభిస్తుంది. ప్రైవేట్ కంపెనీల రీఛార్జ్ ధరలు పెరుగుతున్న క్రమంలో వినియోగదారుల ఖర్చులు తగ్గించేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ తీసుకొచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలలో 50 రోజుల ప్లాన్ అంటే రూ.500 వరకు రీఛార్జ్ ఉంటుంది. కానీ అదే బీఎస్ఎన్ఎల్ రూ.150 తక్కువ ధరలో అందిస్తుంది. ఇక త్వరలో క్రిస్మస్ వస్తున్న క్రమంలో మరో ప్రత్యేక ప్లాన్ విడుదలకు బీఎస్ఎన్ఎల్ రెడీ అవుతోంది.

**త్వరలో బీఎస్ఎన్ఎల్ 5జీ**

కొత్త ఏడాదిలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 5జీ సర్వీసులను ప్రారంభించనుంది. ఇటీవలే లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసి ఓ మైలురాయి సాధించింది. వీటినే 5జీకే మార్చనున్నారు. వచ్చే ఏడాది ప్రారభంలోనే ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన కేంద్రాల్లో 5జీ సర్వీసులను ప్రారంభించనుంది.

# నిలిచిపోనున్న యూపీఐ, ఏటీఎం సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్




దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన కోటక్ మహీంద్ర బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేశాయి. ఆదివారం సిస్టమ్ మెయింటెనెన్స్ కారణంగా కొన్ని గంటల పాటు ఆన్‌లైన్ సేవలు నిలిచిపోనున్నాయి. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు నిలిచిపోనున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన కోటమ్ మహీంద్రా బ్యాక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 21న ఆన్‌లైన్ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని తెలిపింది. ఆ రోజున ఉదయం 3.30 గంటల నుంచి 4.30 గంటలకు వరకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని కస్టమర్లకు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. మెయింటెనెన్స్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని వల్ల ఏయే సేవలు నిలిచిపోతాయనేది కూడా ప్రకటనలో వివరించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

**నిలిచిపోనున్న సేవలు**

కోటక్ బ్యాంక్ పాత యాప్ పనిచేయదు. ఇక కొత్త యాప్ కూడా వర్క్ అవ్వదు. అలాగే కోటక్ 811 అప్లికేషన్ సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక ఇతర అనుబంధ అన్‌లైన్ సేవలు కూడా ఆగిపోతాయి. అయితే రూ.20 వేలకు తక్కువగా ఉండే ఏటీఎం ట్రాన్సాక్షన్లపై ప్రభావం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంక్ స్పష్టం చేసింది. కస్టమర్లు ముందే అలర్ట్ అయి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అవసరమైన సేవలు ముందే పొందాలని పేర్కొంది. నాణ్యమైన సేవలు అందించేందుకు బ్యాంకింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.

**హెడ్‌డీఎఫ్ సేవలు బంద్**

ఇక హెచ్‌డీఎఫ్‌సీ ఆన్‌లైన్ సేవలు ఈ నెల 21వ తేదీన అర్ధరాత్రి 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిలిచిపోతున్నాయి. ఆన్‌లైన్ సేవలైన యూపీఐ, నెట్ బ్యాంకింగ్ సేవలు బంద్ కానున్నాయి. మెయింటెనెన్స్ కారణంగా సేవల్లో అంతరాయం ఏర్పడనుంది.

# గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందా..? ఒక్క దెబ్బకు డౌట్లన్నీ క్లియర్ చేసిన FSSAI



గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందనే పుకార్లపై %ఖీూూా×% స్పందించింది. దేశంలో లభ్యమయ్యే గుడ్లు సురక్షితమైనవని, క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయనడానికి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్ ఉన్నాయన్న వార్తలను ఖండించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. గుడ్డు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చిన్నతనం నుంచి అందరూ వినే ఉంటారు. ఎంతో మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల్లో గుడ్డు ముందు ఉంటుంది. అలాంటి గుడ్డు గురించి కొన్ని రోజులుగా పలు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందంటూ.. గుడ్లను క్యాన్సర్‌కు ముడిపెడుతూ సోషల్ మీడియాలో పలు పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూా×%) స్పందించింది. అవన్నీ తప్పుడు వార్తలంటూ కొట్టిపారేసింది. దేశంలో లభ్యమవుతోన్న గుడ్లు సురక్షితమైనవి అంటూ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాటిల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని చెప్పేందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. దీంతో గుడ్డపై ఉన్న డౌట్లు అన్ని ఒక్క దెబ్బకు క్లిక్ అయిపోయాయి. మన దేశంలో విక్రయించే గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్‌ను గుర్తించినట్లు కొన్నిరోజులుగా పలు పోస్టులు వెలుగులోకి వచ్చాయి. 2011లో తీసుకువచ్చిన ఆహార భద్రత నిబంధలన ప్రకారం.. పౌల్ట్రీ, ఎగ్ ప్రొడక్షన్ జరిగే అన్ని దశల్లో నైట్రోఫ్యూరాన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు వెల్లడించారు.

# ఎంత సంపాదిస్తున్నా.. పొదుపు చేయలేకపోతున్నారా? ఈ అలవాట్లు మార్చుకోండి.. మీ డబ్బు కొండలా పెరుగుతుంది!



చాలా మంది మంచి ఆదాయం సంపాదిస్తున్నా, పొదుపు చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. ఖరీదైన ఫోన్‌లు, %జువీ×%లు, సోషల్ మీడియా పోలికలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లే దీనికి ప్రధాన కారణాలు. ఈ అలవాట్లను గుర్తించి, వాటిని మార్చుకుంటేనే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. చాలా మంది నెలకు రూ.లక్ష సంపాదించినా.. నెలాఖారుకు వచ్చేసరికి అప్పులు చేస్తుంటారు. పొదుపు అనే మాట మర్చిపోతారు. అది ఇంట్లో వివాదాలకు కారణం అవుతూ ఉంటుంది. ఏదైన అనుకోని ఆపద వస్తే ఇతరుల వద్ద చేయి చాపకతప్పదు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు చాలా మంది డబ్బు పొదుపు చేయాలనుకుంటారు. కానీ కేవలం అనుకుంటారు వాస్తవానికి వచ్చేసరికి చేయరు. మరి పొదుపు చేయకుండా అడ్డుపడుతున్న విషయాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఖరీదైన ఫోన్లు, ఇంటర్నెట్, నెట్‌ఫ్లిక్స్, ఫుడ్ డెలివరీ లేదా ఫిట్‌నెస్ యాప్‌ల కోసం ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. కచ్చితంగా అవసరం అయితేనే వీటిని ఎంచుకోవాలి. ప్రజలు మొదట డబ్బు ఆదా చేసి, ఆ తర్వాత వస్తువులు కొనేవారు. నేడు ముందుగా %జువీ×%లు తీసుకుంటారు, తరువాత పొదుపు చేస్తారు. ఈఎంఐల కారణంగా రూ.70,000 ఫోన్ %జువీ×%లో చౌకగా అనిపిస్తుంది, కారు, ఇంటి %జువీ×%లు కలిసి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని తీసుకుంటాయి. %జువీ×%లు పొదుపు చేయనియవు. ముందుగా ఈఎంఐలు తగ్గించుకోవాలి, పూర్తిగా వదిలించుకోవాలి. అప్పుడే మీరు పెద్ద మొత్తంలో డబ్బు పొదుపు చేయగలుగుతారు. గతంలో ప్రజలు తమను తాము తమ పొరుగువారితో పోల్చుకునేవారు. ఇప్పుడు వారు తమను తాము %×అర్ఘుస్త్రతీఘఎ%లో వేలాది మందితో పోల్చుకుంటున్నారు. మంచి ఇళ్ళు, విదేశీ ప్రయాణం, ఖరీదైన కార్లు ఇలా ప్రతిదీ సోషల్ మీడియాలో ఇతరుల్లా కనిపించాలని అనుకుంటున్నారు. ఈ ఒత్తిడి మనం అవసరం లేనప్పుడు కూడా ఖర్చు చేయవలసి వస్తుంది. ఈ అలవాటును మార్చుకోవాలి. వీప్రజలు 20-30 సంవత్సరాలు ఒకే ఉద్యోగం చేసేవారు. నేడు ఎప్పుడైనా ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్టు, తరచుగా ఉద్యోగ మార్పులు ఒక సాధారణ భయం. అందువల్ల ప్రజలు దీర్ఘకాలిక పెట్టుబడుల జోలికి వెళ్లడం లేదు.

# కానా ల కాదు కగార్!



పచ్చని బాటలో చేతగాని ఆటలు..
చెత్తబుట్టల కథలు..
'చేదు నిజాల'ను అణగదొక్కుడు..
అడవి తల్లిని కుదువవెట్టుడు..
ఆకలి కడుపులల్ల మేకులు దించుడు..
ఒప్పదిది.. ఒప్పదు..!
సాంకేతిక ఆధారమట
డ్రోన్ల క్లిక్కులట
శాటిలైట్ చిత్రమట
కారడవిల బూట్ల సప్పుడట
దాని పేరు 'కగార్' అట..!
ప్రశ్నలొద్దటజి
జవాబే లేదట..
చర్చలొద్దటజి
తూటాలే పొడిసేటి పొద్దట..
ధర్మం, అధర్మమేదో
'కర్మ'కు తెలుసట..!
ఢిల్లీ దోపిడీ ఒడిసి
ఒర్రెల సూపు వద్దది
నేలమ్మ గర్భమొకటే ఉన్నది
'కుటిల నీతి' కుతంత్రమిది
'పగటి కలల' పాపమిది..!
శత్రు గుండెల్లో 'సింధూర్' నాదమట
కోరితే 'శతఘ్నుల మౌనమట'
అవినీతికే అధిక గౌరవమట
అన్నలు నేలకొరిగితే అప్పగించరట
ఆత్మఘోషలే ఆఖరి చూపులట
ఒప్పదంటే ఒప్పదిది..!
డబ్బు ఆకలి నచ్చని ఊరిలో..
అణచివేత నడిచే దారిలో..
కులమతాల కలుషిత వీధిలో..
వేగుచుక్కలై పుడతరు
మండే కడుపున మళ్లా
ఉదయిస్తరు.. ప్రశ్నిస్తరు..!
ఎర్ర పూలకు ఎదురుకాల్పులు
'దంతెవాడ'ను పంటి బిగువున దాసుకున్నది
'మూనాల'ను మదిల వెట్టుకున్నది
పాణాలను మింగే హక్కెక్కడిదన్నది
కర్రెగుట్టల దేరాల జూసి
కడుపుల పేగు కదులుతున్నది..
కొమ్మ సాటున యెక్కి యెక్కి ఏడ్సినది
కండ్లెర్రవడి అడుగుతున్నది ఈ నేలతల్లి..
కగార్ 'కానా'ల కాదని
అవినీతి గుండెల్ల వెట్టమని

# నా అడుగులటువైపే



ఆకుపచ్చని తనాలను కోరుకుంటే
కాంక్రీట్ శిథిల దృశ్యాలు
దర్శనమిస్తున్నాయిజి
శ్రమైకజీవన సౌందర్యాలను
వీక్షించాలనుకుంటే
కొత్త కొత్త వైరస్ దాడులు వికృతంగా
వికటాట్టహాసం చేస్తున్నాయి
పచ్చని పంట పొలాలు చూడాలనుకుంటే
ఎడారి భూములు వెక్కిరిస్తున్నాయి
ఛిద్రమైన వలస బ్రతుకులు
చిగురించని కొత్త చిగుళ్లు
చదువులమ్మ తల్లి ఒడిలో బడిలో
గురువుల నీడలో చదువుకుందామంటే
పాఠశాల ప్రాంగణాలన్నీ
తాగుబోతుల నిలయాలై
పరిహసిస్తున్నాయిజి
జలధారలతో పుడమి పులకిస్తుందనుకుంటే
కన్నీటి ధారలు వరదలై చెలరేగుతున్నాయి
ప్రస్తుత ధరిత్రి చరిత్ర పఠిస్తుంటే
ప్రతి పూటలోనూ యుద్ధభేరి నినాద నాద
శబ్ద తరంగాలే ధ్వనిస్తున్నాయి
ఇప్పుడు ఉదయాలు కరువై
అంధకారంలో హృదయాలు అలమటిస్తున్నాయి
ఉరుకులు పరుగులతో పడమటి పయనాలు
డాలర్లతో తూకమేసుకుంటున్న జన ప్రవాహాలు
ఏవేవో మస్తిష్కంలో దూరి
విస్ఫోటనం చెందుతూ
నిన్నటి బంధాలను బంధుత్వాన్ని
స్నేహ వారధుల్ని
లోలోపల గాయాలు చేస్తూ
నిలువునా కూల్చేస్తున్నాయి
కదిలే కాలాన్ని ఇదేమని ప్రశ్నిస్తే
ప్రపంచాన్ని యుద్ధమేఘాలు కమ్ముకున్న కాలమని
మానవ బంధాలు మృగ్యమని సెలవిస్తోంది
ఇప్పుడు నాకు నవ్యత్వం కావాలి
నవ్యత్వం అంటే
మానవత్వం పరిమళించే దిశగా
సమాజ గమనం సాగాలి
నా అడుగులటువైపే

# చెరగని కవితా ఝరి



తెలుగు కవిత సృజన ప్రపంచంలోకి ఎన్.అరుణ 'మౌనమూ మాట్లాడుతుంది' అనే కవితా సంపుటితో ప్రవేశించడం నాటి సాహితీ లోకంలో ఒక ఆశ్చర్యం. విద్యార్థి దశలోనే సాహితీ సృజన చేసినా కుటుంబ బాధ్యతలకు అంకితమై నిశబ్దంగా ఉన్న అరుణ ఒక్కసారిగా కవిత్వాన్ని వెల్లువలా సృష్టించి వ చన కవితా చరిత్రలో తనదైన స్థానాన్ని అందుకున్నారు. అగ్నిపర్వతం బద్దలైతే ప్రమాదకరమైన లావా వెలువడుతుంది. అరుణ హృదయం బద్దలై కవిత్వ పరిమళ ప్రవాహం లోకాన్ని ముంచెత్తింది. మౌనం కొత్త వర్ణమాలను సృష్టించుకొని, సరికొత్త వ్యాకరణాన్ని అల్లుకొని మాట్లాడిన మాటలు పాఠకలోకంలో వినూత్న అనుభూతులను, ఆలోచనలను ఆవిష్కరించాయి.

'నన్ను నేనెప్పుడూ వెతుక్కుంటూనే ఉంటాను/ మనస్సు నిండా చిన్న చిన్న శూన్యాలుంటాయి/ ఆ శూన్యాలకు భాష్యమే మౌనం' అంటూ అరుణ మానవ లోకంలో అలుముకున్న శూన్యానికి తాత్విక కవితా భాష్యాన్ని పునర్లిఖించారు.

లౌకిక వ్యవహారాలను వదిలించుకొని, జీవిత రహస్యాలని అవగతం చేసుకొని, కాలం చేసే మార్మికతలను ఛేదించుకొని పరిణత మనసుతో నిండిన వ్యక్తిత్వంతో జీవన సౌందర్యాన్వేషణలో ఒక్కొక్కరు ఒక్కో తీరానికి చేరుకుంటారు. సృజనాత్మకశీలి అరుణ కూడా కవితాత్మక తీరానికి ఆలస్యంగానైనా చేరుకోవడం సహజమైన పరిణామమే. 'లోకానికి అక్షరాలు అప్పుపడ్డాను/ అందుకే కవిత్వం రాస్తున్నా', 'ఋణశేషం నాకిష్టం లేని పని/ అందుకే నన్ను నేను అక్షరంగా మలచుకుంటున్నా'నంటూ విశిష్టమైన వస్తుశిల్పాలతో బలమైన వచన కవితా స్వరంగా శాశ్వత స్థానాన్ని పొందిన కవయిత్రి అరుణ. దశాబ్ద కాలంలో ఎనిమిది కవితా సంపుటాలు సృజించటం సామాన్యమైన విషయం కాదు. 'మౌనమూ మాట్లాడుతుంది'తో మొదలైన కవితాపథం 'పాటల చెట్టు'గా మారి గుప్పెడు గింజల్ని వెదజల్లుతూ 'అమ్మ ఒక మనిషి' అని నిరూపిస్తూ 'హృదయమే వదనం'గా ఆవిష్కృతమై 'సూది నా జీవన సూత్రం' అంటూ తన కవిత్వంలోని అంతస్సూత్రాలను ప్రకటిస్తూ 'కొన్ని తీగలు కొన్ని రాగాలు'గా తన కవితా స్వరాన్ని పాఠక హృదయాల్లో ప్రతిధ్వనించేలా పలకరించారు. బంగారం అనే ఒక లోహంపై ఈ మనుషుల మోహాన్ని ఎంత ఘాటుగా విమర్శించారో చూడండి.'ఇది స్త్రీ హృదయ సౌందర్యాన్ని/ కప్పేసే కాలమేఘం భావనలను గాయపరిచే/ కన్నీటి లోహం/ ఇది మగవాడి ప్రేమ కాదు/రసికత ఇచ్చే కానుక /ఆడదాని బానిసత్వానికి ప్రతీక' అంటూ నలుగురిలోకి వెళ్లినప్పుడు వ్యక్తి సంస్కారాన్ని, జ్ఞానాన్ని కొలమానాలుగా కాకుండా కేవలం లోహాభరణాలతో విలువ కట్టే సమాజంలో బంగారం ధర విపరీతంగా పెరిగితేనన్నా అది జీవితాల్లోంచి అదృశ్యమై మనిషి విలువ తెలుస్తుందని కవయిత్రి ఆకాంక్షించారు. ఆమె ఆకాంక్ష బలపడుతున్న సందర్భంలో అరుణ అదృశ్యమైపోవడం తీరని విషాదం. కవిత్వం-వ్యక్తిత్వం రెండూ తూర్పు పడమరల్లా వేర్వేరుగా ఉన్న కాలంలో అరుణ వ్యక్తిత్వం కవిత్వంలో ఉషోదయమంత వాస్తవికంగా దార్శనికతతో వ్యక్తమవడం విశేషం. అరుణ అమ్మ 'ఒక మనిషి' వారి కవితా దృక్పథానికి ప్రతీక. అమ్మను లేదా స్త్రీని అక్షరాల్లో ఆకాశమంత ఎత్తుకు వర్ణిస్తూ ఆమె ఒక మహాకావ్యమని ప్రశంసించే లోకానికి తీవ్రమైన హెచ్చరిక చేస్తారు. 'అమ్మ గురించి/ కవిత్వం రాయకండి మిత్రులారా!' అని వారిస్తూ 'గోరుముద్దలు గుర్తున్నాయి గాని/ ఇవ్వాళ ఆమెకో ముద్దపడేస్తున్నారా?' అని సూటిగా ప్రశ్నిస్తారు. అందుకే 'అమ్మను/ దేవతను చేయకండి మిత్రులారా/ మనిషిగా గుర్తిస్తే చాలు' అంటారు. అరుణ వాక్యం వారి లాగానే నిరాడంబరంగా వెలిగిపోయింది. వస్తువేదైనా దాన్ని కవిత్వంతో నింపారు. మూలాలను మరిచిపోకుండా తనను తాను అక్షరాల్లోకి అనువదించుకొని సాంత్వన పొందారు. అందువల్లే వారి కవితాక్షరాలు తామరాకు మీద నీటిబొట్టులా తాత్వికంగా పలకరించాయి. అంతలోనే అవి మన మనసులోకి జారిపడి ముత్యాల్లా మారిపోయి మిల మిలలాడుతూ జీవిత అర్థాలను విప్పి చెప్పాయి. అందుకే, అరుణ విశ్రాంత వర్గ కవి కాదు. 'వచ్చేటప్పుడు ఏం వెంట తెచ్చానో తెలియదు/ పోయేటప్పుడు ఏం తీసుకెళ్తానో కూడా తెలియదు/ ఈ అనుభవాలు, జ్ఞాపకాలే కదా జీవితం' అంటూ అరుణ సాహితీ అభిమానుల్లో ఒక చెరగని కవితా జ్ఞాపకంగా నిత్యం వెలుగులీనుతుంటారు.

# కాళ్లు లేదా పాదాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



శారీరక శ్రమ లేదా వ్యాయామం అధికంగా చేసినప్పుడు, వాకింగ్, రన్నింగ్ ఎక్కువ సేపు చేసినా, లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకకు అప్పుడప్పుడు కాళ్ల నొప్పులు వస్తుంటాయి. సాధారణంగా ఒక రోజు విశ్రాంతి తీసుకుంటే ఈ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే కొందరికి కాళ్ల నొప్పులు అంత త్వరగా తగ్గవు. పైగా పోషకాహార లోపం, అసౌకర్యవంతమైన పాదరక్షలను ధరించడం, ఆర్థరైటిస్, అధికంగా బరువు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారికి కాళ్ల నొప్పులు వస్తే ఇంకా ఎక్కువ ఇబ్బంది కలుగుతుంది. అయితే ఈ నొప్పులు తగ్గేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అందుకు గాను పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

### ఎప్సం సాల్ట్, నీలగిరి తైలం..

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కాస్త ఎప్సం సాల్ట్‌ను వేసి కలిపి ఆ బకెట్‌లో కాళ్లను ముంచి ఉంచాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచితే నొప్పుల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే వేడి నీటిలో టవల్‌ను ముంచి దాంతో కాపడం పెడుతున్నా కూడా నొప్పులు తగ్గిపోతాయి. కాళ్లు లేదా పాదాల నొప్పులను తగ్గించేందుకు నీలగిరి తైలం బాగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ఒక బకెట్ లో వేడి నీటిని పోసి అందులో కొద్దిగా నీలగిరి తైలం వేయాలి. అనంతరం అందులో కాళ్ళను ఉంచాలి. మోకాళ్ళ వరకు కాళ్ళను బకెట్ లో ముంచి ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్ళను అలా ఉంచితే కాళ్ళ నొప్పులు తగ్గుతయి. తర్వాత కాళ్ళను బయటికి తీసి సాధారణ నీటితో కడుక్కోవాలి. దీంతో కాళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### పుదీనా టీ, మెంతుల నీళ్లు..

నీలగిరి తైలంకు బదులుగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను కూడా ఉయోగించవచ్చు. దీంతో కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇక నొప్పి ఉన్న ప్రదేశంపై మంచు ముక్కలు ఉండే ఐస్ ప్యాక్‌తోనూ కాపడం పెట్టినట్లు పెట్టాలి. కొద్ది నిమిషాల పాటు మర్దనా చేసినట్లు ఐస్ ప్యాక్‌ను రాయాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. వాపులు తగ్గుతాయి. కాళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల కూడా కాళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. అలాగే రెండు గ్లాసుల నీటిని తీసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ మెంతులను రాత్రిపూట నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే ఆ నీటిని తాగాలి. మెంతుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

### విటమిన్ డి ఆహారాలు..

విటమిన్ డి లోపం ఉన్నవారిలోనూ కాళ్లు లేదా కండరాలు నొప్పులకు గురవుతుంటాయి. కనుక విటమిన్ డి ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. విటమిన్ డి మనకు ఎక్కువగా చేపలు, మాంసం, కోడిగుడ్డు పచ్చ సొన, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు, సోయా మిల్క్, ఓట్ మీల్ వంటి ఆహారాలలో లభిస్తుంది. అలాగే నిత్యం ఉదయాన్నే కొంత సేపు సూర్యరశ్మిలో నిలబడాలి. దీంతో కూడా మనకు విటమిన్ డి లభిస్తుంది. ఇలా పలు చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తింటుంటే కాళ్లు, పాదాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

# ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్న హమాస్ మద్దతుదారులు.. వీడియో



ఇజ్రాయిల్ పార్లమెంట్ కెనెసెట్‌లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ప్రసంగిస్తున్న సమయంలో కొందరు సభ్యులు అడ్డుకున్నారు. ట్రంప్ ప్రసంగం ప్రారంభించిన అయిదు నిమిషాల్లోనే హమాస్‌కు మద్దతు పలుకుతూ ఇద్దరు సభ్యులు నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ఆ ఇద్దరు కెనెసెట్ సభ్యులను బయటకు లాక్కెళ్లారు. ఆ సమయంలో కాసేపు ట్రంప్ తన ప్రసంగాన్ని ఆపారు. చాలా సమర్థవంతంగా భద్రతా సిబ్బంది వ్యవహరించినట్లు ఆ ఘటన తర్వాత ట్రంప్ అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో ఇది చరిత్రాత్మకమైన కొత్త ఆరంభం అన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూకు ఆయన థ్యాంక్స్ తెలిపారు. నెతన్యహూ ధైర్యం అసామాన్యమైందన్నారు. చర్చలకు సహకరించిన అరబ్ దేశాలకు కూడా ట్రంప్ థ్యాంక్స్ చెప్పారు. ఇదొక అద్భుత విజయం అన్నారు. ఇక ఇజ్రాయిల్‌లో స్వర్ణయుగం మొదలైందని, యావత్ ప్రాంతానికే ఇది స్వర్ణ యుగమన్నారు. ఇజ్రాయిల్ ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడు ట్రంప్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. పాలస్తీనాను గుర్తించండి అంటూ ఆయన ఓ ప్లకార్డు పట్టుకున్నారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని ఆ సమయంలో స్పీకర్ ఆమిర్ ఓహనా గట్టిగా అరిచారు. నిరసన వ్యక్తం చేస్తున్న ప్రతిపక్ష ఎంకే సభ్యుడిపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రెండేళ్ల పాటు హమాస్ చెరలో ఉన్న 20 మంది బంధీలు ఇవాళ ఇజ్రాయిల్ చేరుకున్నారు. ఆయుధాల వల్లే శాంతి వెలిసినట్లు ట్రంప్ చెప్పారు. ఆయుధాలు కావాలంటూ ఇజ్రాయిల్ తనను పలుమార్లు కోరిందని, దీంతో ఇజ్రాయిల్ శక్తివంతంగా తయారైందన్నారు. దీని వల్ల శాంతి ఏర్పడినట్లు ట్రంప్ చెప్పారు. శాంతి ఒప్పందం కోసం పనిచేసినవారిలో ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, అడ్వైజర్ జేర్డ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, సెక్రటరీ పీట్ హెగ్‌సేత్ కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. కెనెసెట్‌లో ప్రసంగించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. అబ్రహం, ఇసాక్, జాకబ్ దేవతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఆకాశం నిర్మలంగా మారిందని, తుపాకులు మూగబోయాయని, సైరన్లు మోగుతున్నాయని, పవిత్ర భూమిలో శాంతి సూర్యుడు ఉదయించాడని ట్రంప్ అన్నారు. ఇక ఎప్పటికీ ఈ ప్రాంతం శాంతియుతంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది యుద్ధానికి ముగింపు మాత్రమే కాదు%ౌ% టెర్రర్, మరణాలకు కూడా ఇది ముగింపు యుగమన్నారు. విశ్వాసం, దేవుడిపై నమ్మకం పెరిగే యుగం ఇది అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో కొత్త చరిత్ర లిఖితమైందన్నారు.

# పీఎఫ్ ఖాతాదారులకు సూపర్బ్ న్యూస్.. కంపెనీ మారితే నిమిషాల్లోనే పీఎఫ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్.. సింపుల్ ప్రాసెస్ ఇదే..




మీరు ఒక కంపెనీ నుంచి కంపెనీకి మారాలా.. అయితే ఇది మీ కోసమే. మీరు కంపెనీ మారినప్పుడు మీ పీఎఫ్ బ్యాలెన్స్‌ను కూడా కొత్త కంపెనీలోకి బదిలీ చేసుకోవాల్సి ఉంటుంది. ఈపీఎఫ్‌వో వెబ్ సైట్ ద్వారా ఇది సులువుగా చేసుకోవచ్చు. అదెలా అంటే.. ఈపీఎఫ్‌వో విషయంలో ఖాతాదారులకు అనేక అనుమానాలు ఉంటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు మారడం అనేది సాధారణంగా జరుగుతున్నాయి. ఇలా కంపెనీ నుంచి మరోక కంపెనీకి మారినప్పుడు మీ పీఎఫ్ నిల్వలను కూడా కొత్త కంపెనీలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. అప్పుడే డబ్బులను సలువుగా విత్ డ్రా చేసుకోవచ్చు. చాలామంది కొత్త కంపెనీలోకి పీఎఫ్ బ్యాలెన్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేసుకోరు. దీని వల్ల క్లెయిమ్స్ సమయంలో ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఇది ఎలా చేయాలి..? ఒక కంపెనీ నుంచి మరోక కంపెనీలోకి ట్రాన్స్‌ఫర్ అవ్వడానికి ఎంత టైమ్ పడుతుంది? లాంటి అనేక విషయాలు చూద్దాం.

### ఎన్ని రోజుల సమయం పడుతుందంటే..?

ఈపీఎఫ్‌వో బ్యాలెన్స్‌ను ఒక కంపెనీ నుంచి మరోక కంపెనీకి బదిలీ చేయాలంటే 7 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. కేవైసీ పూర్తి చేయకపోవడం, మీ ప్రెజెంట్ ఎంప్లాయర్ ఆమోదించడంలో ఆలస్యం చేయడం లాంటి కారణాల వల్ల కొన్నిసార్లు ఎక్కువ సమయం పట్టే అకకాశముంది. దీంతో మీరు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ చేయడానికి రిక్వెస్ట్ పెట్టాక ఒకసారి మీ కంపెనీ హెచ్ఆర్‌ని సంప్రదించి సమాచారం అందించండి. దీని వల్ల ప్రాసెస్ మరింత వేగంగా పూర్తవుతుంది. లేకపోతే ప్రక్రియ ఆలస్యం అయ్యే అవకాశముంటుందని చెప్పవచ్చు.

### ప్రాసెస్ ఎలా జరుగుతుందంటే..?

ముందుగా ఈపీఎఫ్‌వో వెబ్ సైట్లోకి వెళ్లి మీ యూఏఎన్ నెంబర్, పాస్ వర్డ్ ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి

ఆ తర్వాత హోమ్ పేజీలో ఆన్ లైన్ సర్వీసెస్ ఎంచుకోవాలి

వన్ మెంబర్-వన్ ఈపీఎఫ్ అకౌంట్ ఆప్షన్ సెలక్ట్ చేసుకోవాలి

మీ వ్యక్తిగత వివరాలు వెరిఫై చేసుకోవాలి

గెట్ డీటైల్స్ బటన్‌పై క్లిక్ చేయాలి. అప్పుడు మీరు ఇంతకముందు పనిచేసిన కంపెనీ వివరాలు వస్తాయి.

పాత కంపెనీ లేదా కొత్త కంపెనీని ఏదొకటి ఎంచుకోవాలి

మీ పీఎఫ్ ఐడీ, యూఏఎన్ నెంబర్ ఇవ్వాలి

గెట్ ఓటీపీపై క్లిక్ చేసి ఓటీపీ నమోదు చేయాలి

ఆ తర్వాత సబ్మిట్‌పై క్లిక్ చేయాలి

### ఇవి చూసుకోండి

మీరు ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలంటే మీ యూఏఎన్ నెంబర్ యాక్టివ్‌గా ఉండాలి. యూఏఎన్ నెంబర్‌కు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి. అలాగే ఆధార్, బ్యాంక్ వివరాలు, పాత కంపెనీ ఎగ్జిట్ డేట్ వంటివి నమోదై ఉండాలి. ఇక మీ కేవైసీని ఎంప్లాయర్ అప్రూవ్ చేసి ఉండాలి.

### స్టేటస్ చేసుకోవడం ఎలా..?

మీరు బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ కోసం రిక్వెస్ట్ పెట్టుకున్నాక స్టేటస్ చెక్ చేసుకోవచ్చు. ముందుగా ఈపీఎఫ్‌వో పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఆన్ లైన్ సర్వీసెస్ ఆప్షన్‌లోకి వెళ్లి ట్రాక్ క్లెయిమ్ స్టేటస్‌పై క్లిక్ చేయాలి. పెండింగ్ విత్ ఎంప్లాయర్ అని కనిపిస్తే.. మీ కంపెనీ యాజమాన్యం అనుమతి పొందాక ఓకే అవుతుంది.

# మీకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉందా? అయితే ఈ వార్త మీ కోసమే..!




దేశంలో పెరుగుతున్న ఆరోగ్య బీమా సమస్యలైన అధిక ప్రీమియంలు, క్లెయిమ్‌ల ఆలస్యం, బిల్లింగ్ లోపాలను పరిష్కరించేందుకు IRDAI ప్రత్యేక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆరోగ్య బీమా సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడం, చికిత్స ఖర్చులను హేతుబద్ధీకరించడం, చీఎజశ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రోత్సహించడం ద్వారా వినియోగదారులకు ఉపశమనం కలిగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో పెరుగుతున్న ఆరోగ్య బీమా సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు పడింది. పాలసీదారులు ఎదుర్కొంటున్న అధిక ప్రీమియంలు, క్లెయిమ్‌ల ఆలస్యం, ఆసుపత్రి బిల్లింగ్ లోపాలపై స్పందిస్తూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక ప్రత్యేక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. సంక్షోభ సమయాల్లో ఆరోగ్య బీమా సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ప్రకటించింది. ప్రస్తుతం వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఆసుపత్రి బిల్లింగ్ విధానం ఒకటి. ఒకే రకమైన చికిత్సకు ఆసుపత్రుల మధ్య భారీ వ్యత్యాసం ఉండటం, బీమా ఉన్నవారికి అధిక ఛార్జీలు విధిస్తున్నారనే అభిప్రాయం పెరగడం వంటి అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. చికిత్స ఖర్చులను హేతుబద్ధీకరించడం, టారిఫ్‌లలో ఏకరూపత తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఉపశమనం కలిగించే ప్రయత్నం జరుగుతోంది. ఇక క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యాలు, నిబంధనలపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను అధిగమించేందుకు డిజిటల్ మార్గాలను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్చేంజ్ (చీఎజశ) వంటి ప్లాట్‌ఫారమ్‌ల వినియోగాన్ని విస్తరించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. దీని ద్వారా క్లెయిమ్ ప్రాసెస్ వేగవంతమై, మోసాలను కూడా తగ్గించవచ్చని భావిస్తున్నారు. అలాగే కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సూచనల మేరకు, బీమా సంస్థలు, ఆసుపత్రుల మధ్య ఉమ్మడి ప్రవర్తనా నియమావళిని అమలు చేయాలనే ప్రతిపాదన కూడా ముందుకు వచ్చింది. ఇది అమల్లోకి వస్తే బిల్లింగ్ వివాదాలు తగ్గి, రోగుల డిశ్చార్జ్ ప్రక్రియ సులభతరం కానుంది. నిపుణుల ప్రకారం ఈ చర్యల ప్రధాన లక్ష్యం ఆరోగ్య బీమాను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా సరళీకరించడం. దీర్ఘకాలంలో ప్రీమియంలను నియంత్రణలో ఉంచడం, పాలసీలను సులభతరం చేయడం ద్వారా ఆరోగ్య బీమాపై ప్రజల విశ్వాసాన్ని పెంచడం లక్ష్యంగా ఉంది. మొత్తంగా ఈ కొత్త కమిటీ చర్యలు అమల్లోకి వస్తే ఆరోగ్య బీమా రంగంలో పారదర్శకత పెరిగి, వినియోగదారులకు గణనీయమైన ఉపశమనం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ట్రైన్ మిస్ అయ్యే ఛాన్స్ ఉండదు.. అరగంట ముందు కూడా స్టేషన్ మార్చుకోవచ్చు సింపుల్‌గా ఇలా చేయండి..




రైలు ప్రయాణికుల కోసం రైల్వేశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. బోర్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు 24 గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకునే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు అరగంట ముందు కూడా మార్చుకునే వెసులుబాటు ఉంది. ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ శుభవార్త అందించింది. ప్రయాణికుల కోసం రైల్వేశాఖ అనేక కొత్త నిర్ణయాలు తీసుకుంది. మెరుగైన సేవలతో పాటు ప్రయోజనం చేకూర్చే అనేక నిర్ణయాలకు శ్రీకారం చుడుతోంది. ప్రయాణికులు పడుతున్న సమస్యలకు చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా టికెట్, బోర్డింగ్ రూల్స్ వంటి వాటిల్లో భారీ మార్పులు చేస్తోంది. ఇప్పటికే టికెట్ క్యాన్సిలేషన్ రూల్స్‌లో ఇటీవల మార్పులు చేయగా.. తాజాగా బోర్డింగ్ రూల్స్ మార్చింది. ఈ కొత్త రూల్స్ ఏంటో చూద్దాం.

### 30 నిమిషాల ముందు కూడా ఛేంజ్

ఇప్పటివరకు ట్రైన్ బయల్దేరడానికి కొన్ని గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశముంది. కానీ ఇప్పుడు ట్రైన్ బయల్దేరే 30 నిమిషాల ముందు కూడా బోర్డింగ్ రైల్వే స్టేషన్ మార్చుకోవచ్చు. ఈ మేరకు కొత్త సదుపాయాన్ని ఐఆర్‌సీటీసీ తీసుకొచ్చింది. ట్రాఫిక్, చివరి నిమిషాల్లో ఏదైనా కారణాల వల్ల ట్రైన్ ఆలస్యమైన సమయంలో ట్రైన్ ఎక్కాల్సిన స్టేషన్ మార్చుకోవచ్చు. ఐఆర్‌సీటీలో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు మాత్రమే ఇది అమల్లో ఉంటుంది. అయితే ఒక్కసారి బోర్డింగ్ స్టేషన్ మార్చుకున్న తర్వాత ఆ స్టేషన్‌కి వెళ్లి ఖచ్చితంగా ట్రైన్ ఎక్కాల్సి ఉంటుంది. లేకపోతే మీ టికెట్ రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.

### ఐఆర్‌సీటీసీ ద్వారా ఇలా..

కొంతమంది చివరి నిమిషంలో ట్రైన్ మిస్ అవుతున్నారు. బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే సదుపాయం వల్ల ట్రైన్ మిస్ అవ్వడం లాంటివి కాస్త తగ్గనున్నాయి. గతంలో 24 గంటల ముందు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు దానికి 30 నిమిషాలకు తగ్గించారు. మీరు ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్, యాప్ లేదా స్టేషన్లలోని కౌంటర్ల వద్ద బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. చివరి నిమిషంలో ప్రయాణాలను సులభతరం చేయడంలో రైల్వేశాఖ తీసుకున్న ఈ కొత్తనిర్ణయం ఉపయోగపడనుంది. కన్ఫార్మ్‌డ్ లేదా ఆర్ఏసీ టికెట్ ఉన్నప్పుడు మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. మీరు ఒకవేళ మార్చుకుంటే తొలి చార్ట్‌లో పేరు కనిపించదు. ట్రైన్ బయల్దేరడానికి ముందు రూపొందించందే సెకండ్ ఛార్ట్‌లో పేరు ఉంటుంది. ఒక టికెట్‌కు ఒకసారి మాత్రమే బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవచ్చు. ఆర్‌సీటీసీ ఫ్లా?ట్‌ఫామ్‌లో మీ టికెట్ కింద చేంజ్ బోర్డింగ్ పాయింట్ అనే ఆప్షన్ల ఉంటాయి. దీనిని క్లిక్ చేస్తే సరిపోతుంది.

# మీ పాన్ కార్డు ద్వారా వేరేవాళ్లు లోన్ పొందారా..? ఈ చిన్న ట్రిక్‌తో వెంటనే తెలుసుకోవచ్చు..

మీరు పాన్ కార్డులను వేరేవారికి ఇస్తున్నారా..? లేదా పాన్ కార్డు కాపీలను అందిస్తున్నారా..? అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే. పాన్ కార్డులను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నారు. దీంతో మీ పాన్ కార్డులు దుర్వినియోగం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది చూద్దాం. ఇటీవల ఆర్థిక మెసాలు పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ మోసగాళ్లు ఇతరుల ఆధార్, పాన్ కార్డు లాంటి డాక్యుమెంట్స్ సంపాదించి నేరాలకు పాల్పడుతున్నారు. పాన్ కార్డు సాయంతో రుణాలు తీసుకుంటున్నారు. ఆధార్, పాన్ లాంటి వ్యక్తిగత ధృవీకరణ పత్రాలను ఎక్కడబడితే అక్కడ ఇవ్వకూడదని ప్రభుత్వాలు, పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల మోసగాళ్లు ఈ పత్రాలతో దుర్వినియోగానికి పాల్పడే అవకాశముంది. దీంతో మీ పాన్ కార్డును ఇతరులు దుర్వినియోగం చేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? అనే విషయాలు చూద్దాం.




### క్రెడిట్ రిపోర్ట్ చెక్ చేస్కోండి

మీ క్రెడిట్ రిపోర్టును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి. దీనిని మీరు అలవాటు చేసుకోవాలి. సిబిల్ వెబ్ సైట్ ద్వారా ఏడాదికి ఒకసారి ఉచితంగా క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. ఇక బ్యాంకింగ్, ఎన్ఎఫ్‌బీసీ సంస్థల నుంచి కూడా క్రెడిట్ రిపోర్ట్ ఉచితంగా యాక్సెస్ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నెంబర్ ఉపయోగించి క్రెడిట్ రిపోర్ట్ చూసుకోవచ్చు. క్రెడిట్ రిపోర్టులో మీరు తీసుకున్న రుణాలు అన్నీ కనిపిస్తాయి. మీకు సంబంధం లేకుండా ఏదైనా లోన్ తీసుకున్నట్లు కనిపిస్తే వెంటనే క్రెడిట్ బ్యూరోకు ఫిర్యాదు చేయండి. మీ పాన్ నెంబర్ ఉపయోగించి ఎవరైనా రుణం తీసుకున్నట్లు మీకు అనిపిస్తే బ్యాంక్‌కి వెళ్లి ఫిర్యాదు చేయండి. దీని వల్ల బ్యాంక్ సిబ్బంది చర్యలు తీసుకుంటారు.

### పాన్ దుర్వినియోగం అయితే..

మీ పాన్ కార్డుపై వేరేవారు రుణం తీసుకుంటే.. పాన్ నెంబర్ మీదే కాబట్టి మీరే రుణం కట్టాల్సి ఉంటుంది. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్ కూడా భారీగా తగ్గుతుంది. దీని వల్ల మీకు భవిష్యత్తులో రుణాలు వచ్చే పరిస్థితి ఉండదు. దీంతో మీరు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. పాన్ కార్డు ఎవరికైనా ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పాన్ కార్డు కాపీలను ఎవరికి పడితే వారికి ఇబ్బకూడదు. సైబర్ నేరగాళ్లు మీ పేరుపై నకిలీ పాన్ కార్డులు సృష్టించి మోసాలకు పాల్పడే అవకాశం కూడా ఉంది. దీంతో మీ పాన్ కార్డు ద్వారా జరిగే లావాదేవీలను ఎప్పటికప్పుడు క్రెడిట్ రిపోర్ట్ ద్వారా చెక్ చేసుకోండి.

# వెండి ధరలపై షాకింగ్ న్యూస్.. వారం రోజుల్లో ఎంత పెరిగాయో తెలుసా..?












బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. గత వారం రోజుల్లో భారీగా పెరుగుదల నమోదు చేశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందంపై గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో పాటు డాలర్ బలహీనపడిపోయింది. దీంతో బంగారం, వెండి వైపు పెట్టుబడులు వస్తుండటంతో ధరలు పెరుగుతున్నాయి.

బంగారం, వెండి ధరలు గత కొద్దిరోజులుగా పుంజుకుంటున్నాయి. గత వారం రోజులుగా ధరలు భగ్గుమంటున్నాయి. గోల్డ్ రేట్లు అధికంగా ట్రేడ్ అవుతోండగా.. వెండి ధరలు కూడా భారీగా పెరుగుదల నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి, అమెరికా డాలర్ బలహీనపడటం కూడా ధరల పెరుగుదలకు కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. గత వారం రోజుల్లో సిల్వర్ ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

**1 / 5**

వారం రోజుల్లో వెండి ధరలు బలంగా పుంజుకున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి నెలకొనడం ధరలు పెరుగుదలకు దోహదపడింది. ఇక అమెరికా డాలర్ బలహీనపడటంతో పెట్టుబడిదారుల దృష్టిని వెండి ఆకర్షించింది. ఈ రెండు అంశాలు వెండి పెరుగుదలకు అనుకూలంగా మారాయి.

**2 / 5**

వారం రోజుల్లో కేజీ వెండిపై రూ.10 వేలు పెరిగింది. వెండి దాదాపు 4 శాతంకిపైగా పెరిగింది. ఏప్రిల్ 5వ తేదీన కిలో వెండి హైదరాబాద్‌లో రూ.2.55 లక్షలుగా ఉండగా.. ఏప్రిల్ 6వ తేదీన రూ.5 వేలు పెరిగి రూ.2.60 లక్షలకు చేరుకుంది. ఇక 7వ తేదీన రూ.2.55 లక్షలు, 8వ తేదీన రూ.2.65 లక్షలు, ఏప్రిల్ 9న రూ.2.60 లక్షలు, ఏప్రిల్ 10న రూ.2.65 లక్షలుగా ఉంది.

**3 / 5**

ఏప్రిల్ 11న రూ.2.65 లక్షలు, ఏప్రిల్ 12న రూ.2.65 లక్షలుగా ఉంది. అంటే వారం రోజుల్లో రూ.10 వేలు పెరిగింది. ఇక సిల్వర్ ధరలు ఒకరోజు తగ్గుతుండగా.. తర్వాత రోజు పెరుగుతున్నాయి. ఇక బంగారం ధరలు కూడా వారం రోజుల్లో పెరిగాయి. గోల్డ్ రేటు రూ.3800 మేర పెరిగింది. ఇరాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణపై రోజుకో ట్విస్ట్ వస్తుండటంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై వైపు చూస్తున్నారు.

**4 / 5**

ఈ క్రమంలో బంగారం, వెండి డిమాండ్‌పై పెరుగుదల ఒత్తిడిని కల్గిస్తోంది. ఇక డాలర్ బలపడితే పెట్టుబడిదారులు దాని నుంచి తమ పెట్టుబడులను మళ్లించేవారు. అయితే డారల్ బలహీనపడితే బంగారం, వెండిపై పెట్టుబడులు పెడతారు. దీంతో వల్ల వీటి ధరలు పెరుగుతాయి.

## వీరికి మజ్జిగ విషంతో సమానం..

# చలువ కదా అని అతిగా తాగితే కథ ముగిసినట్లే!



వేసవి కాలం వచ్చిందంటే చాలు చాలా మంది మజ్జిగ ఎక్కువగా తాగుతుంటారు. ఎందుకంటే ఇది శరీరానికి చల్లదనాన్ని అందివ్వడమే కాకుండా, నీరసం, అలసట వంటి సమస్యలను తరిమి కొడుతుంది. అయితే ఆరోగ్యానికి ఇది చాలా మంచిది అయినప్పటికీ, కొన్ని సమస్యలతో బాధపడే వారు అస్సలే మజ్జిగను తాగకూడదంట. వారు ఎవరో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగ అస్సలే ఎక్కువగా తాగకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే మజ్జిగలో పొటాషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటుంది. అయితే ఇది కిడ్నీ సమస్యలతో బాధపడే వారిలో అనేక రకాల సమస్యలకు కారణం అవుతుంది. అందుకే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగా ఎక్కువగా తాగకపోవడమే మంచిదంట. ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. అయితే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగ అస్సలే ఎక్కువగా తాగకూడదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే మజ్జిగలో పొటాషియం, ఫాస్ఫరస్ పుష్కలంగా ఉంటుంది. అయితే ఇది కిడ్నీ సమస్యలతో బాధపడే వారిలో అనేక రకాల సమస్యలకు కారణం అవుతుంది. అందుకే కిడ్నీ సమస్యలతో బాధపడే వారు మజ్జిగా ఎక్కువగా తాగకపోవడమే మంచిదంట. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడే వారు అస్సలే అతిగా మజ్జిగ తీసుకోకూడదంట. లేకపోతే సమస్య మరింత తీవ్రతరం అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా చల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి, జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడే వారు అస్సలే అతిగా మజ్జిగ తీసుకోకూడదంట. లేకపోతే సమస్య మరింత తీవ్రతరం అయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా చల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి, జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది. కొంత మంది అలెర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, పాలకు సంబంధించినవి ఏవి తిన్నా, చర్మంపై దద్దర్లు వంటి సమస్యలు వస్తాయి. అయితే ఇలా అలెర్జీ సమస్యలతో బాధపడే వారు కూడా మజ్జిగకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొంత మంది అలెర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, పాలకు సంబంధించినవి ఏవి తిన్నా, చర్మంపై దద్దర్లు వంటి సమస్యలు వస్తాయి. అయితే ఇలా అలెర్జీ సమస్యలతో బాధపడే వారు కూడా మజ్జిగకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తీసుకోకూడదంట. దీని వలన కొన్ని సార్లు తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం, కడుపు ఉబ్బరంగా, కడుపు నిండుగా ఉన్న భావన కలగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అందుకే ఈ విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే జీర్ణ సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తీసుకోకూడదంట. దీని వలన కొన్ని సార్లు తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం, కడుపు ఉబ్బరంగా, కడుపు నిండుగా ఉన్న భావన కలగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అందుకే ఈ విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా గుండె సమస్యలు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తాగకూదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందంట. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు. అదే విధంగా గుండె సమస్యలు, హై కొలెస్ట్రాల్ వంటి సమస్యలతో బాధపడే వారు కూడా అస్సలే మజ్జిగ అతిగా తాగకూదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందంట. నోట్ : పై సమాచారం కేవలం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇవ్వడం జరిగింది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

## పల్లీలు వర్సెస్ బాదం.. బరువు తగ్గాలనుకునే

# వారు ఏది తినడం మంచిది

బరువు తగ్గాలనుకునే వారికి,ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి వేరుశనగలు, బాదం రెండూ అద్భుతమైన ఎంపికలు. అయితే చాలా మందిలో ఉండే డౌట్ ఏమిటంటే.. ఈ రెండింటిలో ఏది మెరుగైన ఫలితాలను అందిస్తాయని. మీకు ఇదే డౌట్ ఉందా.. అయితే బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది బెస్ట్ అని తెలుసుకుందాం పదండి



జర్నల్ ఆఫ్ న్యూట్రిషియంట్స్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, రోజూ 10100 గ్రాముల బాదం పప్పులను క్రమం తప్పకుండా తినడం వల్ల రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.అంతే కాదు ఇది చెడు ాణూ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి, అదే సమయంలో మంచి ఎణూ కొలెస్ట్రాల్‌ను పెంచుతుందని తేలింది. దీనికి తోడు, బాదం పప్పులలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీకు ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించి, బరువు నిర్వహణకు సహాయపడుతుంది.

### పల్లీలు వర్సెస్ బాదం

వేరుశనగ: 100 గ్రాముల పచ్చి వేరుశెనగలో సుమారుగా 23 గ్రాముల ప్రోటీన్, ప్రతి ఔన్సుకు 2 గ్రాముల ఫైబర్, దాదాపు 166 కేలరీలు ఉంటాయి. వేరుశెనగలో ఫోలేట్, నియాసిన్‌తో సహా బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి, జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడతాయి, అందువల్ల బరువును అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్న చురుకైన వ్యక్తులకు ఇవి చాలా బాగా ఉపయోగపడుతాయి.

బాదం పప్పులు: బాదం పప్పులు 100 గ్రాములకు 21 గ్రాముల ప్రోటీన్‌తో కొద్దిగా తక్కువ ప్రోటీన్‌ను అందిస్తాయి, కానీ ఫైబర్ విషయంలో చాలా ఉన్నతమైనవి, ప్రతి 100 గ్రాములకు 10.8 గ్రాముల ఫైబర్‌ను కలిగి ఉంటాయి. ఇవి ప్రతి ఔన్సుకు దాదాపు 170 కేలరీలను కలిగి ఉంటాయి. అలాగే వీటిలో విటమిన్ ఇ, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు ఎముకల ఆరోగ్యానికి, యాంటీఆక్సిడెంట్ రక్షణకు, మొత్తం శ్రేయస్సుకు తోడ్పడతాయి, ఇవి పరోక్షంగా బరువు తగ్గించే ప్రయత్నాలను మెరుగుపరుస్తాయి.

### వేరుశనగ వల్ల కలిగే ప్రయోజనాలు

వేరుశనగలు తక్కువ ధరలో దొరికే గొప్ప ప్రోటీన్. ఇందులో ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల కండరాలు బలోపేతం అవ్వడానికి, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ దీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో, జీవక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. తక్కువ ధరలో ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకునే వారికి ఇది సరైన ఎంపిక.

### బాదం వల్ల కలిగే ప్రయోజనాలు

బాదం పప్పులు పోషకాల గని, ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగించి, అనవసరమైన ఆహారం తీసుకోకుండా చేస్తుంది. ఇందులో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించడానికి, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇందులో ఉండే విటమిన్ జు, కాల్షియం చర్మ సౌందర్యానికి, ఎముకల పుష్టికి మేలు చేస్తాయి.

### బరువు తగ్గడానికి ఏది మంచిది

రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి, కానీ మీ అవసరాన్ని బట్టి మీ ఏది అవసరమో దాన్ని ఎంచుకోవాలి. మీరు ప్రోటీన్ కోసం చూస్తుంటే వేరుశనగలు మంచి ఆప్షన్ అవుతాయి. ఒక వేళ మీరు ఆకలిని నియంత్రించుకోవాలి అనుకుంటే, ఫైబర్ ఎక్కువగా ఉన్న బాదం మీకు మంచి ఆప్షన్ అవుతుంది.

# కిడ్నీ ఫెయిల్యూర్ వార్నింగ్స్ - లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసా

## కిడ్నీ వ్యాధి లక్షణాలేంటి - డాక్టర్ ను ఎప్పుడు సంప్రదించాలంటే



రక్తం నుంచి వ్యర్థపదార్థాలను తొలగించడంతో పాటు శరీరంలోని ద్రవాలను సమతుల్యంగా ఉంచడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కిడ్నీలు ఫెయిల్యూర్ కావడం వల్ల రోగాల బారిన పడడంతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందంటున్నారు నిపుణులు. అయితే, కిడ్నీ సమస్యను ముందుగానే గుర్తించడం వల్ల మరణం నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో కిడ్నీ వ్యాధిని సూచించే హెచ్చరిక సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం కిడ్నీ వ్యాధిని సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ముఖ్యంగా, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి అయితే ఎటువంటి హెచ్చరిక సంకేతాలు లేకుండా కిడ్నీలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రారంభ సంకేతాలు సాధారణంగా ఉండటం వల్ల, వ్యాధి తీవ్రమై డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరమయ్యే వరకు చాలా మందికి తమకు ఈ సమస్య ఉన్నట్లు తెలియదట. ఈ క్రమంలో డయాబెటిస్, రక్తపోటు, జీవనశైలికి సంబంధించిన వ్యాధులు పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా కిడ్నీల సమస్యల భారం వేగంగా పెరుగుతోందని పలు పరిశోధనల్లో వెల్లడైంది. దీనిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు. అందుకు, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

రాత్రి సమయంలో తరచూ మూత్రవిసర్జన :

కిడ్నీ వ్యాధికి సంబంధించిన ప్రారంభ సంకేతాల్లో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం ఒకటని అప్ర౦.బని పేర్కొంది. ముఖ్యంగా, రాత్రిపూట మూత్ర విసర్జన చేయడానికి చాలాసార్లు మేల్కొంటునట్లయితే అది కిడ్నీ వ్యాధి లక్షణం కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల్లోని ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రవిసర్జన చేయాలనే కోరిక పెరుగుతుందంటున్నారు. మరి ముఖ్యంగా, రాత్రిపూట ఎక్కువసార్లు నిద్రలేవాల్సి వస్తుందని వివరిస్తున్నారు.

పాదాలు లేదా కాళ్లలో వాపు :

మూత్రపిండాల వైఫల్య లక్షణాల్లో చేతులు, చీలమండలు లేదా ముఖం చుట్టూ వాపు వస్తుందని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఅష పేర్కొంది. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు అవి అదనపు సోడియం ద్రవాన్ని, నీరును ఫిల్టర్ చేయలేవని నిపుణులు చెబుతున్నారు. ఇది క్రమంగా ద్రవ నిలుపుదలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా, పాదాలు లేదా కాళ్లలో వాపు వస్తుందని వివరిస్తున్నారు. ముఖ్యంగా, దిగువ భాగాల్లో బూట్లు లేదా సాక్స్ వేసుకునే ప్రదేశంలో సాధారణంగా కంటే గట్టిగా ఉన్నట్లు మీకు అనిపిస్తే అది కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని సూచిస్తున్నారు.

మూత్రంలో రక్తం :

మూత్రంలో రక్తం కనిపించడం అనేది కిడ్నీలు దెబ్బతిన్నాయనడానికి తీవ్రమైన సంకేతమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూత్రంలో రక్తం వస్తే మూత్ర నాళానికి నష్టం జరిగిందని చెబుతున్నారు. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ లేదా తీవ్రమైన కిడ్నీ వ్యాధికి సంకేతం కావచ్చని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మూత్రం గులాబీ, ఎరుపు లేదా గోధుమ రంగు లేదా రక్తం గడ్డకట్టడాన్ని గమనించినట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు. మూత్రంలో రక్తం అనేది కిడ్నీ వ్యాధికి అత్యంత ఆందోళనకరమైన హెచ్చరిక సంకేతాల్లో ఒకటని పేర్కొంది.

నురుగతో కూడిన మూత్రం :

నురుగుతో కూడిన మూత్రం రావడాన్ని ప్రోటీన్యూరియా అంటారు. కిడ్నీలు దెబ్బతిన్నప్పుడు ప్రోటీన్ లను సమర్థంగా ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు మాత్రమే ఇలా జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఫలితంగా, అల్బుమిన్ వంటి ప్రోటీన్లు మూత్రంలోకి లీక్ అవుతాయని, దీనివల్ల మూత్రంలో నురుగు ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు.

శ్వాస ఆడకపోవడం :

కిడ్నీ వ్యాధి వల్ల ఊపిరితిత్తుల్లో ద్రవాలు పేరుకుపోవడానికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. దీంతో శ్వాస ఆడకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. ఇది కిడ్నీ వ్యాధి చివరి దశలో ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు. కానీ, కొందరిలో ఈ సమస్య ప్రారంభ దశల్లో కూడా సంభవించవచ్చని తెలియజేస్తున్నారు. శరీరం నుంచి వ్యర్థాలు, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయలేకపోతే అవి ఊపిరితిత్తుల్లో పేరుకుపోతాయని, దీని వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని పేర్కొంది. ముఖ్యంగా, విశ్రాంతి తీసుకునేటప్పుడు లేదా పడుకునేటప్పుడు శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉంటే వీలైనంత త్వరగా డాక్టర్ ను సంప్రదించడం మంచిదట.

నిరంతర అలసట, బలహీనత :

అలసట అనేక అనారోగ్య పరిస్థితులకు సాధారణ లక్షణం. కిడ్నీలు సరిగ్గా పనిచేయనప్పుడు శరీరం వ్యర్థ, విష పదార్థాలతో నిండిపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, ఒంట్లో శక్తి లేకపోవడం, అలసటకు దారి తీస్తుందంటున్నారు. తగినంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా నిరంతర అలసటగా అనిపిస్తే కిడ్నీ వ్యర్థాలను సమర్థవంతంగా ఫిల్టర్ చేయడం లేదని అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# అరుదైన వ్యాధి “పోర్ఫిరియా“ - సూర్యున్ని చూస్తే ఏం జరుగుతుంది

## పోర్ఫిరియా అంటే ఏంటి

## ఈ వ్యాధి వస్తే చనిపోతారా



‘నాకొక రేర్ జెనెటిక్ డిజార్డర్ ఉంది. ఆ కండిషన్ రిలేటెడ్ టు పోర్ఫిరియా. సింపుల్‌గా చెప్పాలంటే నేను ఆ సూర్యున్ని చూస్తే ఆయన కొడుకు యముడు నా అంతు చూస్తాడు‘ సూర్య జం సూర్య సినిమాలో హీరో నిఖిల్ సిద్ధార్ధ తమ ఫ్రెండ్స్ అయినా తనికెళ్ల భరణి, సత్యతో తన హెల్త్ కండిషన్ గురించి వివరిస్తారు. పోర్ఫిరియా అంటే ఏమిటి రకాలు, లక్షణాలు, చికిత్స పద్ధతులు గురించి ఏం చెప్తుందో ఇప్పుడు తెలుసుకుందాం! సూర్యరశ్మి మన శరీరానికి, మానసిక ఆరోగ్యానికి ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ప్రధానంగా విటమిన్ డి ఉత్పత్తికి సూర్యకాంతే సహజమైన వనరు. అంతేకాదు, రోగనిరోధక శక్తి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే సూర్యరశ్మిలో నడవడం వల్ల ఊబకాయాన్ని నివారించవచ్చు. సాధారణంగా రోజుకు 10 నుంచి 30 నిమిషాల పాటు ఎండలో ఉండటం వల్ల కొన్ని చర్మ వ్యాధులు తగ్గే అవకాశం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. అలాగే, మానసిక ప్రశాంతత, మంచి నిద్రకు సహాయపడుతుంది. ఈ క్రమంలో సూర్యరశ్మి వల్ల కలిగే ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొందరిలో జన్యుపరమైన లోపాలు లేదా శరీర తత్వం వల్ల సూర్యకాంతి తగిలితే అత్యంత అరుదైన, తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వాటిలో ముఖ్యమైనవి : జెరోడెర్మా పిగ్మెంటోసమ్ , పోర్ఫిరియా సోలార్ అర్టికేరియా సోలార్ రెటినోపతి పోర్ఫిరియా అంటే : పోర్ఫిరియా అనేది శరీరంలో పోర్ఫిరిన్లు అనే సహజ రసాయనాలు పేరుకుపోవడం వల్ల కలిగే అరుదైన జన్యుపరమైన రుగ్మతల సమూహాన్ని సూచిస్తుంది. శరీరంలోని హిమోగ్లోబిన్ పనితీరులో పోర్ఫిరిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్తకణాలలోని ఒక ప్రోటీన్. ఇది ఐరన్‌ను బంధించి, పోర్ఫిరిన్ తో కలసి శరీరమంతటా ఆక్సిజన్ ను సరఫరా చేస్తుంది. ఈ క్రమంలో పోర్ఫిరిన్ లను హీమ్‌గా మార్చడానికి ఎనిమిది ఎంజైమ్ లు అవసరం. ఈ ఎంజైమ్ లలో ఏవి తగినంతగా లేకపోతే, పోర్ఫిరిన్ లు శరీరంలో పేరుకుతాయి. పోర్ఫిరిన్‌ల అధిక స్థాయిలు ప్రధానంగా నాడి వ్యవస్థ, చర్మంలో తీవ్రమైన సమస్యలను కలిగిస్తాయి. పోర్ఫిరియా రకాలు : ఫోర్ఫిరియా చర్మం, నాడీ వ్యవస్థలపై ప్రభావం చూపుతుంది. ఇది ప్రభావితం చేసే అవయవాన్ని బట్టి రెండు రకాలుగా ఉంటుంది. అక్యూట్ పోర్ఫిరియా : ఇది ప్రధానంగా నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు ఎక్కువ కాలం ఉండవు. కానీ, కాలక్రమేణా మళ్లీ మళ్లీ రావచ్చు. ఇందులో నరాలు దెబ్బతినడం, కండరాల బలహీనతకు కారణమవుతాయి. ఇవి తగ్గడానికి చాలా సమయం పడుతుంది. శరీరంలో ‘పోర్ఫోబిలినోజెన్ డీమినేజ్‘ అనే ఎంజైమ్ లోపం వల్ల విషపూరితమైన పోర్ఫిరిన్ పేరుకుపోయి ఈ పరిస్థితి ఏర్పడవచ్చు. క్యుటేనియస్ పోర్ఫిరియా : ఈ రకమైన వ్యాధిలో సూర్యరశ్మి తగిలినప్పుడు చర్మంపై లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా ముఖం, చేతుల వెనుక భాగం, చెవులు, మెడ వంటి భాగాలు ప్రభావితమవుతాయి. సూర్మరశ్మి తగిలినప్పుడు చర్మంపై బొబ్బలు రావడం, దురద, చర్మం పెళుసుగా మారడం వంటివి జరుగుతాయి. ఈ క్రమంలో మొత్తం అన్ని రకాల పోర్ఫిరియాలోనూ ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ అనేది అత్యంత సాధారణమైనది. ఇది ప్రతి లక్ష మందిలో సుమారు 5 నుంచి 10 మందికి వస్తుంది. ఎవరికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది అక్యూట్ పోర్ఫిరియా : ఇది పురుషుల కంటే మహిళలలో ఎక్కువగా కనిపిస్తుంది. సాధారణంగా ఇది 15 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్నవారిలో మొదలవుతుంది. క్యుటేనియస్ పోర్ఫిరియా : వీటిలో ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ అనేది ఎక్కువగా 40 ఏళ్లు పైబడిన వారిలో, ముఖ్యంగా పురుషులలో వస్తుంది. మిగిలిన రకాల క్యుటెనియస్ పోర్ఫిరియాల లక్షణాలు తరచుగా చిన్నతనంలోనే కనిపిస్తాయి. పోర్ఫిరియా వల్ల కలిగే దుష్ప్రభావాలు : కాలేయ క్యాన్సర్ : పోర్ఫిరియా వల్ల కాలేయానికి హాని కలిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, ‘అక్యూట్ పోర్ఫిరియా‘ వల్ల కాలేయ క్యాన్సర్ వచ్చే అవకాశం పెరుగుతుంది. ‘పోర్ఫిరియా క్యుటేనియా టార్డా‘ వల్ల కాలేయం దెబ్బతినడమే కాకుండా, సిరోసిస్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ‘ప్రోటోపోర్ఫిరియా‘ ఉన్న వారిలో సుమారు 5 శాతం మందికి కాలేయ వైఫల్యం సంభవించవచ్చు. అలాగే, వీరిలో పోర్ఫిరిన్లతో కూడిన పిత్తాశయ రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. రక్తహీనత : ‘కంజెనిటల్ ఎరిథ్రోపోయిటిక్ పోర్ఫిరియా‘, ‘హెపాటోఎరిథ్రోపోయిటిక్ పోర్ఫిరియా‘ వంటి రకాలు తీవ్రమైన రక్తహీనతకు కారణం కావచ్చు. ఇవి ప్లీహం పరిమాణం పెరగడానికి దారితీస్తాయి. దీనివల్ల రక్తహీనత మరింత తీవ్రమవుతుంది. అధిక రక్తపోటు, కిడ్నీ సమస్యలు : అక్యూట్ పోర్ఫిరియా ఉన్న వారికి అధిక రక్తపోటు, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ. ఇది చివరకు కిడ్నీ వైఫల్యానికి దారితీయవచ్చు. పోర్ఫిరియా లక్షణాలు : అక్యూట్ పోర్ఫిరియా లక్షణాలు స్వల్పంగా లేదా తీవ్రంగా ఉండవచ్చు. ఇవి కొన్ని రోజుల నుంచి వారాల పాటు కొనసాగుతాయి. లక్షణాలు కనిపించే సమయాన్ని ‘అటాక్స్‘ అంటారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే, ఇది ప్రాణాపాయంగా మారవచ్చు. చాలామందికి జీవితంలో ఒకటి లేదా కొన్ని సార్లు మాత్రమే ఇటువంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే, ఒకసారి అటాక్స్ వచ్చిన వారిలో సుమారు 3 నుంచి 5 శాతం మందికి ఏడాదికి నాలుగు లేదా అంతకంటే ఎక్కువ సార్లు వచ్చే అవకాశం ఉంటుంది. ట్రిగ్గర్స్ : స్త్రీ హార్మోన్లు (ముఖ్యంగా ప్రొజెస్టెరాన్), కొన్ని రకాల మందులు, తక్కువ కార్బొహైడ్రేట్స్ తీసుకోవడం, మద్యం సేవించడం, ధూమపానం వంటివి ఈ అటాక్స్ తీవ్రతను పెంచుతాయి. ఎలా వస్తుంది : చాలా రకాల పోర్ఫిరియాలు జన్యు పరివర్తనల వల్ల సంభవిస్తాయి. కొన్ని రకాల పోర్ఫిరియాలు తల్లిదండ్రులలో ఒకరి నుంచి పొందిన జన్యు పరివర్తన వల్ల వస్తే, మరికొన్ని రకాలు ఇద్దరు తల్లిదండ్రుల నుంచి పొందిన రెండు జన్యు పరివర్తనల వల్ల వస్తాయి. ఈ క్రమంలో అక్యూట్ పోర్ఫిరియాకు కారణమయ్యే జన్యు పరివర్తనలు ఉన్న చాలామందిలో ఈ వ్యాధి ఎప్పుడూ బయటపడదు. అయితే, ఈ జన్యు పరివర్తనలు ఉన్నవారిలో అక్యూట్ పోర్ఫిరియా రావడానికి లేదా తీవ్రతరం కావడం కొన్ని కారణం కావచ్చుట. మహిళల హార్మోన్లు : ముఖ్యంగా ప్రొజెస్టెరాన్ కొన్ని రకాల మందులు : హార్మోన్ల గర్భనిరోధక మందులు, కొన్ని రకాల యాంటీ బయాటిక్స్, అనస్థీషియా మందులు, మూర్ఛ వ్యాధికి వాడే మందులు కార్బోహైడ్రేట్లు తక్కువగా తీసుకోవడం : ఉపవాసం ఉండటం, డైటింగ్ చేయడం, అనారోగ్యం లేదా బరువు తగ్గడానికి చేసే సర్జరీ వల్ల సంభవించవచ్చు. మద్యపానం : ముఖ్యంగా, తక్కువ సమయంలో ఎక్కువ మద్యం సేవించడం. ధూమపానం చికిత్స : పోర్ఫిరియా చికిత్స అనేది ఏ రకమైన పోర్ఫిరియా, లక్షణాలు ఎంత తీవ్రంగా ఉన్నాయి అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అక్యూట్ పోర్ఫిరియా : కొన్ని రకాల మందులకు దూరంగా : పోర్ఫిరియా ఉన్నవారికి హాని కలిగించే మందులను వాడకూడదు. ఏదైనా కొత్త మందులు, విటమిన్ సప్లిమెంట్లు లేదా మూలికా మందులు తీసుకునే ముందు తప్పనిసరిగా డాక్టరును సంప్రదించాలి. సమతులాహారం : ఉపవాసాలు లేదా కఠినమైన డైటింగ్ చేయకుండా సరైన ఆహారం తీసుకోవాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా : ధూమపానం మానేయాలి. మద్యం విషయంలో మహిళలు రోజుకు ఒక డ్రింక్, పురుషులు రెండు డ్రింక్స్ కంటే ఎక్కువ తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. లివర్ ట్రాన్స్‌ప్లాంట్ : చాలా అరుదైన కేసుల్లో, ఇతర చికిత్సలు పనిచేయనప్పుడు, ట్రిగ్గర్స్ పదేపదే తీవ్రంగా వస్తున్నప్పుడు మాత్రమే కాలేయ మార్పిడిని సూచిస్తారు. క్యుటేనియస్ పోర్ఫిరియా : మీకు ఏ రకమైన క్యుటేనియస్ పోర్ఫిరియా ఉన్నా, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పోర్ఫిరియా కటానియా టార్డా : దీనికి సాధారణంగా ఫ్లెబోటోమీ ద్వారా చికిత్స చేస్తారు. అంటే, శరీరంలో ఐరన్ స్థాయిలు తగ్గే వరకు ప్రతి 2 వారాలకు ఒకసారి సుమారు అర లీటరు రక్తాన్ని తీసివేస్తారు. లేదా కొన్ని రకాల మందులను వాడతారు. ఈ సమయంలో రక్త పరీక్షల ద్వారా ఐరన్, పోర్ఫిరిన్ స్థాయిలను తనిఖీ చేస్తారు. రెమిషన్ : సరైన చికిత్సతో చాలామంది కోలుకుంటారు. వారు ఎండలోకి వెళ్లినా లక్షణాలు కనిపించవు. ఈ స్థితి కొనసాగడానికి వ్యాధికి కారణమయ్యే మద్యం, ధూమపానం దూరంగా ఉండాలి. ఎరిత్రోపోయిటిక్ ప్రోటో పోర్ఫిరియా వీరికి ఎండలో ఉన్నప్పుడు నొప్పి కలగకుండా ఉండేందుకు కొన్ని మందులను సూచిస్తారు. కంజెనిటల్ ఎరిత్రోపోయిటిక్ పోర్ఫిరియా తీవ్రమైన లక్షణాలు ఉన్న పిల్లలకు, దాత నుంచి ఆరోగ్యకరమైన కణాలను తీసుకుని బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ చేయాలని వైద్యులు సూచించవచ్చు పోర్ఫిరియా వ్యాధి వస్తే చనిపోతారా : సూర్య జం సూర్య సినిమాలో హీరో ఎండ తగిలితే చనిపోతాడని చూపిస్తారు. కానీ, నిజ జీవితంలో పోర్ఫిరియా ఉన్నవారికి ఎండ తగిలితే చర్మంపై పొక్కులు రావడం, తీవ్రమైన మంట, చర్మం కమిలిపోవడం వంటివి జరుగుతాయి. ఇది ప్రాణాంతకం కాకపోవచ్చు. కానీ చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ సినిమా చూపించినట్లు, పోర్ఫిరియా వ్యాధి ఉన్నవారికి సూర్మరశ్మి అస్సలు పడదు. ఎందుకంటే, ఎండ తగిలినప్పుడు కేవలం నొప్పి మాత్రమే కాకుండా, చర్మం లోపం కణజాలం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే, వీరు సాధ్యమైనంత వరకు రాత్రిపూట లేదా నీడలో ఉండటానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com